# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21 జనవరి 2024 | 16 పేజీలు


## రాష్ట్రానికి పెట్టుబడుల కోసం నేడు సాదీలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన




2లో...

# పాత మొక్కలు పాతర
# కొత్త మొక్కల జాతర



2 లో..

- రోడ్డు పక్కన నాటుతున్న మొక్కలు
- వానకాలంలో నాటాల్సిన మొక్కలు
- శీతకాలంలో నాటుతున్న మొక్కలు
- ఎండిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు
- సోషల్ అడిట్ ఉందనే పనుల పరుగులు
- పర్యవేక్షణ లేక ఎండుతున్న మొక్కలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** హరితహారం పథకం అధికారుల నిర్లక్ష్యానికి నీరుగారిపోతోంది. మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో నాటిన మొక్కలన్నీ ఎండిపోతున్నాయి. పచ్చనీ చెట్లతో పల్లెలన్నీ ప్రశాంతంగా ఉండాలనే ప్రభుత్వం లక్ష్యం నేరవేరడం లేదు. రోడ్డు పక్కల నాటిన మొక్కలను సంరక్షణ లేక ఎండిపోయాయి. కొన్ని గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా మొక్కల జాడ కనిపించడం లేదు. కానీ రోజు రోడ్డుకు ఇరువైపులా పంచాయతీ కార్యాలయం వాటర్ ట్యాంక్‌తో నీళ్లు పోస్తున్నామని రికార్డులు చెపుతున్నాయి. అయినప్పటికి మొక్కలు దక్కకపోవడం పై అనుమానాలు కలుగుతున్నాయి.



2లో...

## రామగుండం మున్సిపల్ అభివృద్ధికి
# నిధులు కేటాయించాలి

- నియోజక వర్గ ప్రజలకు సాగు, మంచి నీరు అందించాలి
- ఇరిగేషన్ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేయాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు.

## 18 సంవత్సరాలు నిండిన
# ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

- ఆదివారం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు క్యాంప్ ఏర్పాటు
- ఓటర్ల వివరాలు, అభ్యంతరాలు, సవరణలు ఉన్నట్లయితే తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** 18 పంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

2 లో..



2 లో..

# నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలందించాలి



## పాత మొక్కలు పాతర
# కొత్త మొక్కల జాతర

మొదటి పేజీ తరువాయి..

రూ.కోట్ల నిధులతో మొక్కల పెంపకం చేపట్టిన ప్రభుత్వం, వాటిని సంరక్షించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపిస్తుంది. అంతేకాకుండా వానకాలంలో మొక్కలు నాటాల్సిన మొక్కలను శీతకాలంలో నాటడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి. నర్సరీ నుంచి తీసుకవచ్చిన మొక్కలు దాదాపు మీటరు ఉండగా, అదే మొక్కకు గత నాలుగు నెలలుగా నీళ్లు పోసిన పెరుగకపోగ, ఎండిపోయాయి. వాటి స్థానంలో వారం రోజులుగా రోడ్డుకు ఇరువైపులా కొత్త మొక్కలను నాటుతున్నారు. ఎందుకంటే ఈ నెలాఖరు కల్లా సోషల్ ఆడిట్ ఉండడంతో ఈ తతంగమంతా అధికారులు యుద్ద ప్రతిపాదికన చేపడుతున్నారు. దీని పై ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే క్షేత్ర స్థాయి సిబ్బందితో పాటు మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. అందులో భాగంగా కోనరావుపేట మండలం కొలనూర్ నుంచి మర్తన్‌పేట గ్రామం వరకు శుక్రవారం ఎండిపోయిన మొక్కల స్థానంలో కానుగా కొత్త మొక్కలను ఉపాధి కూలీలతో నాటుతున్నారు. గతంలో కొన్ని చోట్ల ఏపుగా పెరిగిన చెట్టు కిందనే మరో





మొక్కను నాటితే ఎలా పెరుగుతదనీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రామన్నపేట నుంచి కొలనూర్ గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి పక్కన మొక్కలే కనిపించకకుండా పోయి, కేవలం గుంతలు మాత్రం దర్శనమిస్తున్నాయి. ఎగ్లాస్‌పూర్ గ్రామానికి వెళ్లె ప్రధాన రహదారి పక్కన పెట్టిన మొక్కకు కవర్ తీయకుండా పెట్టడం పై సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. అదేవిధంగా సోషల్ ఆడిట్‌లో పాత మొక్కలు ఎండిపోయినవి చూపేడితే ఆడిట్ కాదనే సాకుతో కొత్త మొక్కల పెంపానికి శ్రీకారం చుట్టారు. మొక్కల నాటడం వచ్చే ఆగష్టులో చేపట్టాల్సిన ఉండగా జనవరి మాసంలోనే నాటడం ఎంటనీ ఆటుగా వెళ్లుతున్న వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇదే తంతు సాగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. సోషల్ ఆడిట్ బృందం గ్రామాల్లో సంచరిస్తూ, బతికున్నా మొక్కల లెక్కింపు కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో ఎండిన మొక్కలు, పెరగని మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటుతున్నారు. సోషల్ ఆడిట్ కోసమే మాత్రమే మొక్కలు నాటుతున్నారనే తప్ప,వాటిని కాపాడాలనే ఉద్దేశం కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా గతంలో నాటిన మొక్కల కోసం ప్రతి రోజు పంచాయతీ ట్రాక్టర్ ట్యాంక్ ద్వారా నీళ్లు పోసిన ఎందుకు బతకలేవనే ప్రశ్నలు తలెత్తున్నాయి. అంతేకాకుండ కొత్తగా నాటిన మొక్కల్లో కూడ ఎండిన మొక్కలను నాటుతున్నారు. ఇంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికి, అధికారులు ఎందుకు చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలకు తావిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్‌ల పర్యవేక్షణ లేకపోవడంతోనే మొక్కలన్నీ ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా మొక్కల సంరక్షణ వకడ్బందీగా చెప్పట్టి, హరిత హారం మొక్కలను కాపాడేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి





మొదటి పేజీ తరువాయి..

నివారం కరీంనగర్ పట్టణంలోని వావిలాల పల్లిలో అల్ఫోర్స్, శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో శనివారం, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక క్యాంపును అర్హులైన, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఫామ్ 6 ద్వారా వారి దరఖాస్తును బిఎల్ఓలకు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ సంధ్య రాణి, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రమేష్, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మొదటి పేజీ తరువాయి..

హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఆయన కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నియోజక వర్గ అభివృద్ధితోపాటు, ఇరిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ ఇరిగేషన్ ఎల్లంపల్లి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి చివరి ఆయ కట్టు వరకు సాగు, తాగునీరు అందించాలని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తయితే పాలకుర్తి మండలంలోని మరికొన్ని గ్రామాలకు పూర్తి స్థాయిలో నీరు అందుతుందని పేర్కొన్నారు. కార ఒపరేషన్‌కు నిధులు మంజూరు అయితే డివిజన్‌లలో రోడ్లు, డ్రైనేజీతోపాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో నియోజక వర్గ అభివృద్ధి కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యంతో రామగుండం నియోజక వర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. పాలకుర్తి, అంతర్గాంలోని ప్రభుత్వ భవనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి పాలకుర్తి, అంతర్గాంలోని రెండు మండలాలలో ఉన్న గ్రామాలు రామారావుపల్లి, జయ్యారం,



డిఎంఎఫ్ ఫండ్ 200 కోట్లు, స్పెషల్ ఫండ్ 100 కోట్లు మొత్తం రామగుండం కార్పొరేషన్‌కు 300 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీంతోపాటు అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని అన్నారు. అలాగే పంచాయతీ రాజ్ తరుపున 40 కోట్ల నిధులను మంజూరు చేయించాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

### రాష్ట్రానికి పెట్టుబడుల కోసం
## నేడు సౌదీలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

- తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెలుతున్న వైనం




మొదటి పేజీ తరువాయి..

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకరావటమే ధ్యేయంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం అంతర్జాతీయ 54వ సదస్సుకు దావోస్‌కు వెళ్లిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు దావోస్‌లో ప్రపంచ స్థాయి వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రాష్ట్రంలో రూ. 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించిన మంత్రి శ్రీదర్‌బాబు మరిన్ని పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకరావటానికి గాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు సౌదీ లోని జద్దాకు నేడు వెళ్లనున్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి వివిధ ప్రపంచస్థాయి సంస్థలతో కలిసి ఒప్పందాలు కుదురు చ్చుకొని దాదాపు రూ.40వేల కోట్ల పెట్టుబడులు సాధించిన శ్రీధర్‌బాబు రాష్ట్రానికి మర్ని పెట్టుబడులు కోసం నేడు ఆదివారం సౌదీలోని జెడ్డాలో పర్యటించనున్నారు. దావోస్‌లో జరిగిన పెట్టుబడుల ఒప్పందాలకు కొనసాగింపుగా ఈ జెడ్డా పర్యటన కొనసాగనున్నది. నేడు జెడ్డాలో ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ సెడ్కో కెపిటల్స్ ప్రతినిధులతో సమావేశం అవుతారు. తరువాత జెడ్డా ఛాంబర్స్‌తో కీలక బేటి ఉంటుంది. అనంతరం ఆహార ఉత్పత్తుల దిగ్గజమైన సవోలా గ్రూప్ సీఈవోతో మంత్రి శ్రీధర్‌బాబు కీలక చర్చలు జరుపనున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సిఈవో బోర్డు సభ్యులతో చర్చలు జరుపుతారు. అనంతరం షర్‌టోమిస్ కార్పొరేషన్ ప్రధానకార్యాలయాన్ని సందర్శించి అక్కడి సంస్థ ప్రతినిధులతో తెలంగాణలో పెట్టుబడులపైన చర్చిస్తారు. తరువాత ఐటర్జీ హోల్డింగ్ కంపెనీ చైర్మన్ మాజెన్ బెట్టర్జీతో మంత్రి శ్రీదర్‌బాబు సమావేశం అవుతారు. ఇదే క్రమంలో అరంకో ప్రతినిధులతో కీలక సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాత్రి షెరటన్ హోటల్‌లో జరిగే ఇన్వెస్ట్‌ట ఇన్ తెలంగాణ షోలో శ్రీధర్‌బాబు పాల్గొననున్నారు. ఈ భేటిల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనువైన సానుకూల వాతావర్ణం గురించి ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు వివరిస్తారు.

### నిర్దేశిత సమయంలో
## ప్రజలకు సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా ప్రజలకు వివిధ సేవలు నిర్దేశిత సమయంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఒకే అంశంపై ప్రజలు పలు మార్లు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రావద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ సేవలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర నివేదిక తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తహశీల్దార్‌లను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు తదితర ప్రతిపాదనలు, మార్పులు ఏమైనా ఉంటే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్‌లు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, కలెక్టరేట్ కార్యాలయ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, డిటి ప్రవీణ్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలోని మల్యాల ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లింగంపేట గ్రామానికి చెందిన కొత్తపల్లి అంజయ్య (35) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. అంజయ్య తన ద్విచక్ర వాహనం ఎపి 15 ఎసి 1238 అనే వాహనంపై వేములవాడ నుంచి లింగంపేటకు వెళ్తుండగా, అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టడంతో అంజయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ అంజయ్యను 108 అంబులెన్స్‌లో వేములవాడ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత



చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన అంజయ్య తన ముబైల్ ఫోన్ ను పోగొట్టుకోగా సిఈఐఆర్ ద్వారా కనుకొన్కి బాధితునికి శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా చందుర్తి ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముబైల్ ఫోన్ పోయినట్లయితే వెంటనే సిఇఐఆర్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కొల్పోయిన ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్‌సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరుగుతుందని అన్నారు. సిఇఐఆర్ ద్వారా మల్లారం గ్రామానికి చెందిన అంజయ్యకు తన ఫోన్‌ను అందించడం జరిగిందని అన్నారు.

# పంట పొలాల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మదాపూర్ గ్రామంలో పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి నాగమణి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాండం, తొలుచు పురుగు ఎక్కువగా వస్తే దీని నివారణకు కార్బోఫ్యూరాన్ గుళికలు, కార్తఫ్ హైడ్రోక్లోరైడ్50ఎస్పీ మందులతో నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# శుద్ధజల యంత్రం పాఠశాలకు బహుకరణ



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని కల్లూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చిట్నేని శైలజ జగన్‌రావు దంపతులు జగన్‌రావు తండ్రి కీర్తిశేషులు మురళీధర్ రావు జ్ఞాపకార్థం శుద్ధజల యంత్రన్ని బహుకరించారు. శుద్ధజల యంత్రంతో పాఠశాల విద్యార్థులకు నీటి సౌకర్యం కల్పించినందకు సర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఉపాధ్యాయులు చిట్నేని శైలజను శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు తయారు చేసి అప్లోడ్ చేయాలి

### గ్రామపంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి
### నిర్దేశించిన లక్ష్యం మేరకు హార్టికల్చర్ ప్లాంటేషన్ చేయాలి
### అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్, ప్రభాతవార్త:

సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, మండల పరిషత్ డెవలప్మెంట్ ప్లాన్ ప్రణాళికలు చేసుకొని నిర్ణీత సమయంలో అప్లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజనీర్ల, పంచాయతీ కార్యదర్శులతో జూమన కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 2023-24 సంవత్సరంలో నిర్ధేశించిన లక్ష్యం మేరకు హార్టికల్చర్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో 50 మంది కూలీలు కచ్చితంగా హాజరు కావాలన్నారు. వ్యవసాయ అనుబంధ, సహజ వనరులు, వ్యక్తిగత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీలు 100 శాతం బ్యాగ్ ఫిల్లింగ్, విత్తనాలు వేయుపనిని పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, మండల పరిషత్ డెవలప్మెంట్ ప్లాన్ నిర్ణీత సమయంలో తయారు చేసి అప్లోడ్ చేయాలన్నారు. ఫిబ్రవరి 2024లోపు ఇంటి పన్నులు కరెంటు బిల్లులు వసూళ్లు పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎల్.శ్రీలత, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, జిఎం ఇండస్ట్రీ నవీన్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి
### మల్లుపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గ్రామ గ్రామాన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎల్లారెడ్డపేట సీఐ శశిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామంలో గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కోసం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత గూర్చి వివరించగా గ్రామస్థులు కలసికట్టుగా గ్రామంలో ఐదు సీసీ కెవెరాలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. వచ్చిపోయే దారుల వద్ద, జనం గుమికూడే ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న గ్రామస్థులను సీఐ అభినందించారు. మండలంలోని మిగతా గ్రామాలు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో జరిగే దొంగతనాలతో పాలు ఏలాంటి సంఘటనలైన అరికట్టవచ్చునని వివరించారు. ప్రతీ గ్రామంలోని గ్రామస్థులు సమిష్టితో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై బొజ్జ మహేష్‌లతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.






# బుగ్గారం సర్పంచ్ సస్పెండ్

### పలు రాజకీయ నాటకాల-అధికారుల అవినీతి మత్తులో పలు కుట్రలు.. సోమవారం అన్ని బట్ట బయలు



బుగ్గారం, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం సర్పంచ్ మూల సుమలత-శ్రీనివాస్ గౌడ్‌ను ఎట్టకేలకు పలు రాజకీయ నాటకాల మధ్య సస్పెండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చుక్క గంగారెడ్డి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి నిధులు దుర్వినియోగం అయ్యాయని గుర్తించి వాటిని రికవరీ చేసి సస్పెండ్ చేస్తున్నట్లు సస్పెండ్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎట్టకేలకు చుక్క గంగారెడ్డి చేసిన నాలుగున్నర ఏండ్ల పోరాటం చివరి దశలో ఫలించింది కానీ అవినీతి మత్తులో మునిగి ఉన్న అధికారులు, ఉన్నతాధికారులు ఈ సస్పెండ్‌ను ఆపేందుకు అనేక రకాలుగా కుట్రలు చేశారని ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. త్వరలో ఈ అధికారుల కుట్రలపై జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ కలిసి ఆధారాలతో సహా మరోసారి ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. ఇప్పటికీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ప్రస్తుత పంచాయతీ కార్యదర్శిని, పలువురు అధికారులను ఈ ఉన్నతాధికారులు కాపాడేందుకు అనేక ప్రయత్నాలు చేశారని వివరించారు.

# చనిపోయి.... ఇద్దరికి వెలుగులు



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన దేశిని లింగమూర్తి మృతిచెందగా ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చునని సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి, డాక్టర్ శంకర్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్‌విపి కరీంనగర్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ గాజుల సతీష్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు. కుటుంబం దు:ఖంలో ఉండి కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుట కు ముందుకు వచ్చిన భార్య విజయ, కుమారులు రాజు, వేణు లకు, ప్రోత్సహించిన గ్రామ సర్పంచ్ మ్యాడగోని కొంరయ్య భాగ్యలక్ష్మి, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, బి. పృథ్వీరాజ్, వాసు, మెర్గు సారంగం, డాక్టర్ వేణు, సంతోష్, కె. వెంకటేశ్వర్లు, భువనగిరి, రాజు, రామగుండం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్, త్రివేది అభినందనలు తెలిపారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగింత




కోనరావుపేట, ప్రభాతవార్త:

నాలుగు నెలల క్రితం పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై డి. అంజనేయులు తెలిపారు. శనివారం మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన ముష్నం నిఖిల్‌కు చెందిన ఫోన్‌ను అప్పగించినట్లు తెలిపారు. రూ.30 వేల విలువ గల ఫోన్‌ను నాలుగు నెలల క్రితం పోగొట్టుకోగా, ఇటీవల బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని, సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్ రికవరీ చేయడం జరిగిందన్నారు. ఆ ఫోన్‌ను నిఖిల్‌కు అప్పగించినట్లు ఎస్సై డి.అంజనేయులు వెల్లడించారు.

## బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం




రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ నెల 19నుండి 24వరకు ఆడపిల్లల్ని రక్షిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం అనే కార్యక్రమాలు రోజువారీగా జరుపుకోవాలని జగిత్యాల సీడీపీఓ వీరలక్ష్మి అన్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, పోషకాల విలువల గురించి అవగాహన, నేటి బాలికలే కాబోయే తల్లులుగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆడపిల్లలకి ఎలాంటి సామాజికంగా సమస్యలు ఎదురైనచో చైల్డ్ హెల్ప్ లైన్ టోల్‌ఫ్రీ నెంబర్ 1098నెంబర్‌కు ఫోన్ చేస్తే ఆడపిల్లలకు రక్షణ కల్పించగలుగుతామన్నారు. 18సంవత్సరాలు నిండని ఆడపిల్లలకి బాల్య వివాహాలు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అశ్విని, జనరల్ స్పెషలిస్ట్ గౌతమి, ఉపాధ్యాయులు వనజ, జ్యోతి, సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ భవనం ప్రారంభం



రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని కుర్మపల్లి, ఒడ్డెలింగాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ భవనానిన ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సుభిక్షమైన పాలన అందించే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్‌హక్ కమిటీ ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీశంకర దాసమయ్య మేరు సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించి గత కమిటీ పదవీ కాలం ముగియడంతో అడ్‌హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మెన్ రాంగిరి గణేష్, కోశాధికారిగా గట్ల లక్ష్మణ్, కార్యదర్శిగా గట్ల శ్రీనివాస్, సలహాదారులుగా రాంగిరి సత్తయ్య, లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, రవి, మహేష్, లక్ష్మణ్, శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

## ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ పదవుల కోసం పాకులాడొద్దు

చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త

కొందరు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, మరికొందరు ఉద్యోగులే కానీ మరికొందరు నాయకులు రాజకీయ పదవులు అయిన ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవుల కోసం పాకులాడుతూ ఉన్నారని రాజకీయ పార్టీలతో సంబంధం ఉన్నవారు ఉపాధ్యాయ సంఘాలతో సంబంధం ఏమిటని టిపీఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.

గౌరవ ప్రదమైన వృత్తిని అపవిత్రం చేయవద్దని ఉపాధ్యాయ సంఘాలలో చిచ్చు పెట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ హామీలు అయిన సీపీఎస్ రద్దు, పండిట్, పీటీటీ సమస్యలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని లేని పక్షంలో ప్రభుత్వంపై ఉద్యోగ ఉపాధ్యాయులకు నమ్మకం పోతుందని పులి దేవేందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బాలికల చదువు భవితకు వెలుగు

ఎంపిపి రేణుకాదేవి




ఓదెల, ప్రభాత వార్త:

బాలికల చదువు భవితకు వెలుగు అని ఎంపిపి కునారపు రేణుకాదేవి అన్నారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రామానుజం జన్మదినాన్ని పురస్కరించుకుని మాథ్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఓదెల జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించగా ఎంపిపి కునారపు రేణుకాదేవి, ఎంఈవో ఆరెపల్లి రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... బాలికల చదువు భవితకు వెలుగు అని, బాల్య వివాహాలు నిర్మూలించాలని అదే విధంగా బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని పేర్కొన్నారు. బాలికలు 18 సంవత్సరాలు దాటే వరకు, బాలురు 21 సంవత్సరాలు దాటే వరకు వివాహం చేసుకోరాదని, శారీరకంగా, మానసికంగా ఎదిగిన తర్వాతనే వివాహం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ 100 శాతం పాఠశాలకు హాజరుకావాలని, పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. కాగా ఈ గణిత పోటీలలో మండల పరిధిలోని అన్ని పాఠశాలల 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గరిగంటి అక్షిత తండ్రి రమేష్ జడ్‌పిహెచ్‌ఎస్ ఓదెల మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా గణిత బహుమతులు పొందిన విద్యార్థులను ఎస్‌ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, గణిత ఉపాధ్యాయులు దాసరి అశోక్ లు అభినందించారు. సోమవారం పెద్దపల్లిలో జిల్లా స్థాయిలో జరగబోయే టాలెంట్ టెస్టుకు అర్హత పొందినట్లు జడ్‌పిహెచ్‌ఎస్ ఓదెల ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ, ఎస్‌ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకులతండా రేషన్ షాపులో ఆ బియ్యం ఎక్కడివి

నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని ఆకులతండా గ్రామపంచాయతీ 24వ రేషన్ షాపులో నిల్వ ఉన్న సుమారు వంద బస్తాల సన్న బియ్యం ఎక్కడివి అని ఇదే గ్రామానికి చెందిన నర్సంపేట పిఎసిఎస్ డైరెక్టర్ డ్యాగల రవీందర్ ఆరోపించారు. ప్రతి నెల రేషన్ షాపులకు సివిల్ సప్లయ్ నుంచి వచ్చే బియ్యాన్ని 15వ తేది లోపే గ్రామస్తులకు సరఫరా చేస్తుంటారు. కాని ఆకులతండా రేషన్ షాపుకు మాత్రం వంద బస్తాలు, సుమారు 50 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని సంబంధిత డీలర్ క్వింటాకు రూ.1500లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్‌కు తెలుపగా బియ్యంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పాడన్నారు. అదేవిధంగా సివిల్ సప్లయ్ అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని రవీందర్ వాపోయాడు. ఇట్టి విషయమై ప్రభాతవార్త సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులను తెలుసుకోవడానికి ప్రయత్నించగా వారు ఫోన్లకు స్పందించడం లేదు. ప్రతి నెల ఐదవ తేది లోపు రేషన్ షాపులకు వచ్చే బియ్యాన్ని 15వ తేది లోపే ప్రజలకు సరఫరా చేయాలనే నిబంధన ఉంది. సుమారు 50 క్వింటాళ్ల బియ్యం ఈ షాపులకు ఎలా వచ్చాయని సందేహంగానే ఉంది. ఇట్టి విషయమై సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తండా వాసులు అంటున్నారు.

## విద్యార్థులలో సృజనాత్మక పెంచేందుకే బాలసభలు

-జెండర్ స్పెషలిస్ట్ హర్షితరెడ్డి

నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త

విద్యార్థులలో సృజనాత్మక పెంచేందుకే బాలసభలు నిర్వహి ంచడం జరుగుతుందని జెండర్ స్పెషలిస్ట్ హర్షితరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో బేటిబచావో, బేటిపడావో స్కీమ్‌లో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గురిజాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బాలసభలు, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. బాలికలకు చట్టాల గురించి, హెల్ప్‌లైన్ సెంటర్స్ గురించి వివరించి పిల్లలకు అవగాహన కల్పించారు. బాలికలలో నైపుణ్యంను పెంచేందుకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీహెచ్‌ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు హర్షితరెడ్డి, గురిజాల సర్పంచ్ గొడిశాల మమత సదానందం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాతం, గ్రామ వైద్యులు సహజ, ఆశ, ఏఎన్‌ఎం, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## స్వచ్ఛ తీర్థ ప్రచారం




కోరుట్ల, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్ ప్రవేశపెట్టిన స్వచ్ఛ తీర్థప్రచారం జనవరి 14నుండి జనవరి 21వరకు కొనసాగే కార్యక్రమంలో భాగంగా దేశంలో ఉన్న పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు శుభ్రపరుచుకోవాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా పట్టణంలోని రామాలయం ఆవరణలో పట్టణ యూత్ సభ్యులు, ఆలయ కమిటీ, మున్సిపల్ సిబ్బంది, పలువురు గుడి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ మహేష్, హేమలత, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తరగతి గదుల నిర్మాణంకై భూమిపూజ



కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రెండు నూతన తరగతి గదుల నిర్మాణంకు మండల జడ్పీటీసీ నాగం భూమయ్య జడ్పీ ప్రత్యేక నిధుల నుండి రూ. 20లక్షలు మంజూరయ్యాయి. ఇట్టి తరగతి గదుల నిర్మాణం కోసం జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచ్ బైర హేమలతమల్లేష్‌లు శనివారం భూమిపూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లోక నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సోమ దేవేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు నేతుల మల్లేష్, రెబ్బాస్ రాజం, సింగిల్ విండో డైరెక్టర్ పంచతి శంకర్, లోక రాజరెడ్డి, పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడిని ఆదుకున్న గుండేటి రవితేజ, సంతోష్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రానికి చెందిన ముకుంద ఆనంద్ ప్రసాద్ అనే వ్యక్తి చాలా కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నందున ఆర్థిక పరిస్థితుల మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా విషయం తెలుసుకున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు గుండేటి రవితేజ సంతోష్‌లు ఆయనకు ఆపద్భాంధవులుగా తమ వంతు సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారం ఆనంద్ ప్రసాద్ ను పరామర్శించి ఆయన చికిత్స నిమిత్తం ఐదు వేల రూపాయల నగదు సహాయంతో పాటు 25 కిలోల రైస్ బ్యాగ్ ని అందించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి గౌడ్, దూడ మహేష్, శనిగరపు తిరుపతి, పులి సంగీత్, గుగ్గిల వెంకటేష్, శివ, దూడం శ్రీధర్, ఆనంద్, తాటిపాముల చిరంజీవి, కుసుమ శంకర్ పాల్గొన్నారు.



## వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు రైతులకు సూచనలు

### మండల వ్యవసాయ అధికారి కే రంజిత్‌కుమార్



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని రైతులు తమ వరి పైరుకు కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లు వివిధ గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో ఈ సందర్భంగా కాండం తొలుచు పురుగు నివారణకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రంజిత్ కుమార్ తెలిపారు. శనివారం రోజున కొండాపూర్‌లో రైతు పొలాన్ని సందర్శించి సమస్యను ప్రత్యక్షంగా చూసిన వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉన్నది గమనించిన వెంటనే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10కేజీలు ఎకరానికి లేదా కార్తాఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8కేజీలు ఎకరానికి లేదా క్లోరంత్రనిలిప్రోల్ ఎకరానికి నాలుగు కేజీల చొప్పున చల్లుకోవాలని సూచించారు. అయితే చల్లేటప్పుడు పొలంలో రెండు ఇంచుల నీటిమట్టం ఉంచి చల్లాలని, నీరు మొత్తం మడిలోనే ఉండాలని సూచించారు. దాని వలన మొగి పురుగు సమర్ధవంతంగా అరికట్టబడుతుందని తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో సల్ఫైడ్ ప్రభావం వలన మొక్క వేర్లు కుల్లిపోయి, నల్లగా మారి కోడిగుడ్డు వాసన వస్తుందని, దాని వలన మొక్కలు ఎండిపోయి, పంట దిగుబడి తగ్గడం జరుగుతుందన్నారు. దీని నివారణకు గాను ల్యాబ్ జింకును రెండు మిల్లీ లీటర్ల నిటిని కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. పంట వేసిన తరువాత కాంప్లెక్స్ ఎరువులను వాడరాదని, కాంప్లెక్స్ ఎరువులను దుక్కిలోనే వేయాలని సూచించారు. అగ్గితెగులు నివారణకు కూడా ఐసోప్రోతయలిన్ మందును 320ఎంఎల్, ఒక ఎకరానికి పిచికారి చేయడం ద్వారా అగ్గి తెగులు నివవారణ సాధ్యం అవుతుందని వ్యవసాయ అధికారి కే రంజిత్‌కుమార్ తెలుపుతున్నారు.

## పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

పెంబట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జెడ్పిచైర్మన్ దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితర నాయకులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

### మానిఫెస్టోలోని అన్ని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాణిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, తద్వారా ఉన్నత పాఠశాలలో సైతం విద్యార్థుల నమోదు పెరుగుతుందని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం విద్య ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, కొఠారి కమిషన్ సూచనలకు అనుగుణంగా బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, కోశాధికారి మానుపాటి బన్నా, కార్యదర్శులు ఆగమయ్య, పివి. ప్రసాద్, శ్రీధర్, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ కొండ్రు అనిల్, సిరిపురం శ్రీనివాస్, బల్లసత్యనారాయణ, గోపి, చిరంజీవి, శ్యమకూర శ్రీనివాస్, ఒజ్జ శ్రీనివాస్, మధుసూదన్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ స్థలం ఆక్రమణపై విచారణ

### ఆక్రమణపై స్పందించిన జిల్లా కలెక్టర్

### మల్లూరులో విచారణలో పాల్గొన్న సొసైటీ సభ్యులు

**మంగపేట జనవరి20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో దిరైతు సేవా సహకార సంఘానికి చెందిన స్థలాన్ని మల్లూరుకు చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని ఈవిషయాన్ని సంఘం వారు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు గిర్ధావరి నేత కుమారస్వామి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రైతుసేవా సహకార సంఘం చైర్మెన్ తోట రమేష్, సీఇఒ జగన్నాధం, డైరెక్టర్‌లు, మండల ప్రజలు అక్కడకు చేరుకుని పరిస్థితిని వివరించారు.

మల్లూరులో గల శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ప్రధమిక సహకార పరపతి సంఘం వారు 1983సంవత్సరంలో ఆక సత్యం, చిన్నయ్య గారి నుండి సర్వే నెంబర్9లో 13గుంటల భూమిని మల్లూరు గ్రామంలో కొనుగోలు చేసి 1983లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయి ంచుకుని ఆస్థలంలో సంఘంకు సంబందించిన భవన నిర్మాణం చేయడం జరిగింది. అప్పటి నుండి గ్రామ పంచాయితీ రికార్డుల్లో నమోదు చేశారు. ఇప్పటి వరకు సంఘం పేరు మీదనే ఉంది, శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ప్రాధమిక సహాకార పరపతి సంఘం మల్లూరు విలీన ప్రక్రియలో బాగంగా మంగపేటకు మార్చడం జరిగింది, 2020 సంవత్సరంలో కూడా సంఘానికి సంబంధించిన భవనం ఉంది. ఈభవనం శిధిలావస్థకు చేరడంతో దానిని కూల్చి వేశారు. ఈస్థలంలో భవన శిధిలాలు ఉన్నాయని జనవరి17 ఆక రామక్రిష్ణ, ఆక నరేందర్‌బాబు ఈస్థలాన్ని ఆక్రమించుకున్నారు, ఆస్థలంలో పోల్స్ పాతడంతో ఈవిషయాన్ని తెలుసుకున్న సంఘం చైర్మెన్‌తోట రమేష్, వైస్ చైర్మెన్ స్థలం వద్దకు వెళ్ళి ఆపనులను అడ్డుకున్నారు. ఆదే రోజు ఎస్ఐ, తహశీల్దార్‌కు పిర్యాదు చేశారు. శుక్రవారం జిలా్ల కలెక్టను కలిసి ఈవిషయంపై పిర్యాదు చేయడం జరిగిందని రమేష్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిర్ధావరి కుమారస్వామి ఆస్థలాన్ని పరిశీలించి గ్రామస్తులను విచారణ జరిపారు. వారి వాంగ్మూల ం తీసుకున్నారు. ఈకార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు మాజీ అధ్యక్షులు, మల్లూరు, గాంధీనగర్, నర్సింహాసాగర్, కొత్తమల్లూరు, చుంచుపల్లి గ్రామాలకు చెందిన వారు సిబ్బంది



# జగిత్యాల వార్త

## దుబ్బరాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**సారంగాపూర్, ప్రభాతవార్త :**

మండలంలోని పెంబట్ల-కోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఉదయం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పట్టభద్రుల శాసన మండలి సభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి దుబ్బరాజన్నను దర్శించుకున్నారు. వీరికి ఆలయ పండితులచే పూర్ణకుంభ స్వాగతం ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి శేష వస్త్రం, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న, కోనాపూర్ సర్పంచ్ ఆకుల జమున రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సరళ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. అనూష, ఎస్సై తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులలో పాల్గొన్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

సారంగాపూర్ మండలంలోని లక్ష్మిదేవిపల్లి, దర్మనాయక్ తండా, కోనాపూర్ నాగునూర్ గ్రామాలకు చెందిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలకు సంబంధించిన భూమిపూజ, పెంబట్ల నూతన గ్రామ పంచాయతీ ప్రారంభోత్సవ, కార్యక్రమంలో శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొన్నారు. వెంట నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ తీర్థ కార్యక్రమంలో భాగంగా దేవాలయం శుద్ధి



**ధర్మపురి, ప్రభాతవార్త :**

స్వచ్ఛ తీర్థ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని అక్కపెల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బిజెపి నాయకులు శనివారం దేవాలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయం ప్రాంగణంలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. అయోధ్య రామ మందిరం ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుమందాస్ సత్యనారాయణ, పల్లెర్ల సురేందర్, గాజు భాస్కర్, కస్తూరి రాజన్న, అప్పం మల్లేష్, నారవేణి మూర్తి, పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**వెంకటాపూర్, జనవరి 20, ప్రభాతవార్త :**

గుడుంబా అమ్మకాలను నియంత్రించేందుకు వెంకటాపూర్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని మల్లయ్యపల్లి, చత్రుప్పుల పల్లె, గ్రామాలలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీ పాత్రలను ధ్వంసం చేయడంతో పాటు అక్రమంగా గుడుంబా తయారీ చేస్తున్న చత్రుప్పులపల్లికి చెందిన భూక్య జయరాం, మల్లయ్యపల్లికి చెందిన జరుపుల లక్ష్మీలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# తాగి వాహనాలు నడిపితే జైలుకే..



పోలీస్‌స్టేషన్ మందుబాబులకు కౌన్సిలింగ్
డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుపడిన 21 మందికి జైలు శిక్ష
29 మందికి జరిమాన
పట్టణ సీఐ రఘుపతి

కోనరావుపేట,ప్రభాతవార్త:
తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపుతామని సిరిసిల్ల పట్టణ సీఐ రఘుపతి అన్నారు. శనివారం మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి ఆయన సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డ 21 మందికి జైలు శిక్షతో పాటు జరిమానా, 29 మందికి ఒక్కొక్కరికి రూ.3 వేల జరిమానాను సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ తీర్పును వెల్లడించారని అన్నారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా, 50 మందది మందుబాబులు పట్టుబడగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందనీ,ఇంకెప్పుడు మద్యం తాగి వాహనాలు నడపవమని వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. శిక్ష పడిన వారిలో ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.3వేల జరిమాన, ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.5 వేల జరిమాన,12 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.3 వేల జరిమాన, ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.3 వేల జరిమాన విధించగా, వీరితో పాటుగా 29 మందికి ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున జరిమాన విధించడం జరిగిందని సీఐ తెలిపారు. ప్రతి రోజు పట్టణ పరిధిలో డ్రంక్ డ్రైవ్ టెస్టులు,వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. తాగి వాహనాలు నడిపి పట్టుబడ్డ వారికి, వారి తల్లిదండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తాగి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని, ఉపాధి అవకాశం కూడా దొరకదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లఘిస్తే వారిపై చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదనీ సీఐ సూచించారు.

# మెట్‌పల్లి వార్త

## ఆత్మనగర్‌లో బేటీ బచావో-బేటీ పడావో



మెట్‌పల్లి – ప్రభాతవార్త :
మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలకు సంపూర్ణ సాధికారిక ఇవ్వడం, సమాన అధికారాలు, అవకాశాలు కల్పించడం గురించి వివరించారు. బాలికలను చదివించడం, పౌష్టికాహారం తీసుకోవడం, 18నెలలు దాటినా తర్వాత కూడా చదివించడం, సమాన అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఉపసర్పంచ్ చిలివేరి విజయ్, పాఠశాల హెచ్ఎం సతీష్, సిహెచ్ఓ కృష్ణవేణి, హెచ్ఎస్ ప్రభావతి, హెచ్ఎస్ అచ్యుత్‌రావు, పాఠశాల టీచర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భీమవరం..

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల బ్యూరో,ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన భీమవరం శ్రీనివాస్‌కు కండువా కప్పి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చక, కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులైనా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భీమవరం శ్రీనివాస్ పార్టీలోకి రావడం శుభసూచికమన్నారు. అందరి సహకరంతోనే ఈ ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పని చేస్తామని కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,నాయకులు నాగుల సత్యనారాయణ, ఆకునూరు బాలరాజు,వెలిముల తిరుపతిరెడ్డి, సామల దేవదాస్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో మండలంలోనే గ్రామాన్ని ఆదర్శంగా నిలిపా

కోనరావుపేట,ప్రభాతవార్త:
అభివృద్ధిలో మండలంలోనే గ్రామాన్ని ఆదర్శంగా నిలిపాని సర్పంచ్ మంతెన సంతోష్ అన్నారు.శనివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం తన పై లేనిపోని ఆరోపణ చేస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ పేరిట ఇసుక కోసం డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలో వాస్తవం లేదన్నారు. మూలవాగు పక్కన ఉన్న గ్రామాల్లో ఇతర గ్రామాలకు ఇసుక తీసేందుకు అడ్డుకోగా, తమ గ్రామంలో మాత్రం ఇసుకను తీసేందుకు అనుమతి ఇచ్చామన్నారు. అభివృద్ధిని కోరుకునే వ్యక్తిగా ఉన్న తన పై వాస్తవం లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిరంతరం గ్రామం కోసం పని చేసే, తన పై కొందరు కావాలని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ప్రజలే తిప్పికొడుతారని సర్పంచ్ సంతోష్ అన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

మెట్‌పల్లి – ప్రభాతవార్త :
మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై శనివారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా డా.రణధీర్ గుప్తా పిఎస్కి అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు విటమిన్స్ లోపాలు లేకుండా పౌష్టికాహారం తినాలని అలాగే శరీరంలో గడ్డలుగా ఉండి తగ్గకపోవడం పెరగడం జరుగుతూ ఉంటే కుటుంబ సభ్యులు వెంటనే తెలియజేయాలని తెలిపారు. అలాగే నోటిలో పోగాకు, గుట్కా వంటివి వాడడం వల్ల , అలాగే నాలుకకు నోటిపన్ను తగిలి గాయంగా నాలుక ఉండడం ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి దంత వైద్యుడిని సంప్రదించి పెరిగిన నోటి పన్నును తగి ్గంచుకోవాలని అలాగే నాకు ఏ దురలవాటు లేదని నాకు క్యాన్సర్ రాదని అనుకోవద్దని ఇప్పటి ఆహార పదార్థాలు వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఏమైనా అనుమానాలు ఉంటే తక్షణమే వైద్యుడి ద్వారా తెలుసుకోవాలని అలాగే విద్యార్థులు పళ్లి పట్టీలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, కోశాధికారి ఇల్లెందుల శ్రీధర్, ఆర్‌సి శివ శ్రీనివాస్, జడిసి గంగుల మురళి, ఎంఈఓ కనకతార, గడ్డం శంకర్‌రెడ్డి, పోలీస్ శ్రీనివాస్, వెంకటేశం, ఆల్ రౌండర్ గంగాధర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల 6వ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ బొంది రమేష్

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను 6వ తరగతి నందు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బొంది రమేష్ శనివారం తెలిపారు. పాఠశాలలో 7,8,9,10వ తరగతుల యందు ఉన్న ఖాళీల కొరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. 6 నుండి 10వ తరగతి వరకు దరఖాస్తుల స్వీకరణ 12-1-24 నుండి 22-2-24 వరకు, హాల్‌టికెట్ డౌన్‌లోడ్ 1-4-24, పరీక్ష తేది 7-4-24 పరీక్ష జరుగు సమయం ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు 6వ తరగతి, మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు 7 నుండి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగనున్నట్లు వివరించారు.

పరీక్ష ఫీజు ఓసీ విద్యార్థులకు రూ. 200లు, బీసీ,ఎస్సీ,ఎస్టీ,పీహెచ్‌సీ,ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు రూ. 125 ఫీజు చెల్లించవల్సి ఉంటుందని వెల్లడించారు. మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు ఇవ్వబడనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు పాఠశాలలోని అధ్యాపక బృందాన్ని సంప్రదించవల్సిందిగా పేర్కొన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థీ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత..

ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగహన
మహిళ సాధికారత కో ఆర్డినేటర్ రోజా




కోనరావుపేట,ప్రభాతవార్త:
బాలికల సంరక్షణ మన అందరి బాధ్యతని, వారి ఎదుగుదలకు అందరూ ప్రోత్సహించాలని మహిళ సాధికరత కో ఆర్డినేటర్ రోజా కోరారు. శనివారం కోనరావుపేట మండలం ఆదర్శ పాఠశాలలో మహిళ సాధికారత, బాలికల సంరక్షణ పై విద్యార్థులకు అవగహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఇప్పటికి సమస్యలతో సతమతమవుతున్నారని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. అదేవిధంగా బాలికల లైంగిక వేధింపుల కొనసాగుతున్నాయని, వాటిని అరికట్టే బాధ్యత అందరి పై ఉందన్నారు. అందుకే మహిళలకు ఉన్న రక్షణ చట్టాల పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆపద సమయంలో బాలికలు, మహిళలు ఆధైర్యపడకుండా, ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే షీ టీంల దృష్టికి తీసుకవెళ్లాలని, లేని పక్షంలో తమ దృష్టికి తీసుకరావలన్నారు. మహిళ సాధికరత ఉన్నప్పుడే మహిళలు అన్ని రంగాల్లో పూర్తిగా రాణించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, దేవిక, అంజలి,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ అధ్యక్షులుకు మండల నాయకుల సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:
మూడవ సారి రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికయిన ప్రతాప రామకృష్ణను మండల బీజేపీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. వేములవాడ పట్టణంలో రామకృష్ణను మర్యాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, లక్ష్మీపురం రాజుగౌడ్, సుంకోజు కృష్ణప్రసాద్, పత్తి స్వామిరాజు, బట్టు రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# అటవీ అభివృద్ధి పనులను పరిశీలించిన పిసిసిఎఫ్

**పులిమడుగు క్యాంపింగ్‌సైట్ ప్రారంభోత్సవం**

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

గూడూరు అటవీ సబ్‌డివిజన్‌లోని గూడూరు, గంగారం, కొత్తగూడ రేంజిలలో కంపా కార్యక్రమం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పిసిసిఎస్(సిఎఎంపిఎ) సువర్ణ శనివారం పరిశీలించారు. ఈ మేరకు కంపా నిధులతో చేపట్టిన, చేపడుతున్న ప్లాంటేషన్ పనులను, పలు నిర్మాణ కార్యక్రమాలను ఆమె పరిశీలించి పనుల ప్రగతిపై సమీక్షించారు. ప్రధానంగా కార్లాయి సెక్షన్‌లోని పులిమడుగు వద్ద నూతనంగా నిర్మించిన క్యాంపింగ్‌సైట్‌ను పిసిసిఎస్ ప్రారంభించారు. కొనసాగుతున్న పనులు గురించి స్థానిక అటవీ అధికారులు పిసిసిఎఫ్‌కు వివరించారు. పులిమడుగు ప్రాంతంలో ఏర్పాటు చేసిన బోటింగ్ ప్రక్రియను కూడా పిసిసిఎఫ్ పరిశీలించినట్లు తెలిసింది. ఈ సందర్శనలో భద్రాద్రికొత్తగూడెం సిసిఎఫ్



భీమానాయక్, మానుకోట, గూడూరు ఎఫ్‌డిఓలు కృష్ణమాచారి, చంద్రశేఖర్‌రావు, ఎఫ్‌ఆర్వోలు చలపతి, సురేష్, సువర్చల, డిఆర్‌ఓలు, ఎస్‌ఓలు, ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు.

# గణిత ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

తెలంగాణ గణిత ఫోరం (టిఎంఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గణితంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో పలువురు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లాస్థాయి టాలెంట్‌టెస్టుకు ఎంపికయ్యారు. ఫోరం మండల అధ్యక్షుడు జి శ్రీనివాస్



సంబంధిత వివరాలు వెల్లడించారు. గణిత టాలెంట్ టెస్టులో ఆంగ్లమాధ్యమంలో గడిల రేవంత్(గూడూరు) ప్రథమ, బి రాకేష్(తీగలవేణి) ద్వితీయ, ముదునూరి ప్రశాంత్ తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. తెలుగు మాధ్యమంలో బానోతు మహేష్(తీగలవేణి) ప్రథమ, బి రాజ్‌కుమార్(ఎహెచ్‌ఎస్ గూడూరు) ద్వితీయ, జాటోతు మహేష్(తీగలవేణి) తృతీయ బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ ఆరుగురు విద్యార్థులు ఈ రెండు విభాగాల్లో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ టాలెంట్ టెస్టు నిర్వహణలో హెచ్‌ఎంలతో పాటు ఫోరం ప్రతినిధులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**44 మంది విద్యార్థులు గైర్హాజర్**

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

గూడూరులో కేంద్రీయ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాల కొరకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో గూడూరు, ఖానాపురం, నల్లబెల్లి, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన 292 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా శనివారం ప్రవేశ పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 248 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షా కేంద్రం సూపరిండెంట్‌గా వ్యవహరించిన హెచ్‌ఎం చీర భిక్షపతి తెలిపారు. పరీక్ష జరుగుతున్న సమయంలో జిల్లా విద్యాధికారి రామారావు, తహసిల్దార్ అశోక్‌కుమార్‌లు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి నిర్వహణను పరిశీలించారు. ఐదు



మండలాల నుండి తమ పిల్లలతో తరలివచ్చిన పేరెంట్స్ పరీక్ష కొనసాగిన రెండు గంటల పాటు పరీక్షా కేంద్రం వద్దనే వేచి ఉండి పరీక్ష ముగిసిన తర్వాత తమ పిల్లలను తీసుకొని వెళ్లారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని చిన్నఎల్లాపురం శివారు హోముతండాకు చెందిన ఇస్లావత్ శ్రీనుతో పాటు నలుగురు ఇటీవల జరిగన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, బంధువులను పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామిలు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల సమీప బంధువైన ఆ గ్రామ సర్పంచ్ బాలునాయక్‌తో వీరు మాట్లాడి ప్రమాద సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూ. 5వేలు ఆర్థికసాయమందించారు. అనంతరం గూడూరులో ఇటీవల మృతి చెందిన పూజరి చంద్రయ్యగౌడ్ కుటుంబ సభ్యులను కూడా వీరు శనివారం పరామర్శించారు. చంద్రయ్యగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాకుబ్‌పాషా, నరేందర్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడ జనవరి 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల విద్యాకేంద్రం కార్యాలయంలో ఆధార్ సొసైటి ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఇడబ్ల్యూసిఎ రాష్ట్ర బాధ్యులు దనసరి అంజయ్య, చుంచ సారయ్య, వట్టం సాయిలు, తోలెం దెవదాస్, ఈసం రాజమ్మ, యాప భ్రమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు ఈసం నర్సింహరావు, సువర్ణపాక సమ్మయ్య, జెజ్జరి శివక్రిష్ణ, మొల్కం వీరస్వామి, ఈసల లక్ష్మయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇర్ప చంద్రయ్య, వాసం పాపయ్య, ఆలూరి కన్నయ్య, ఆలూరి శంకర్, కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సుభాష్, వాసం కిషెందర్, పెనక వెంకటలక్ష్మి, లక్ష్మన్, పూనెం రామచంద్రర్, కల్తి చంద్రకళ, కల్తి నరేందర్, ఇర్ప క్రిష్ణ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం బాధ్యులు పూనెం సంధీప్‌కుమార్, ఏంపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

## ప్రతి యువతి, యువకులు ఓటు నమోదు చేసుకోవాలి : తాసీల్దార్ శ్రీలత



**రుదర్ంగి ప్రభాతవార్త :**

18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి,యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తాసీల్దార్ శ్రీలత అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో శనివారం బూత్ లెవల్ అధికారులతో కలిసి తాసీల్దార్ శ్రీలత ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించి, ఓటరు నమోదు పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ ఓటు హక్కు లేని వారు ఓటు హక్కు చేసుకోవడంతో పాటు జాబితలో పేర్లు తప్పులుంటే సవరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, బూత్ లెవల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**రుదర్ంగి ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పీసరి భూమనందం నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా తన కుటుంబం పేదరికంతో బాధపడుతున్నారు. పీసరి భూమనందం కూతురు వైష్ణవి ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ కాలేజ్ ఫీజ్ చెల్లించేందుకు ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వైష్ణవి కాలెజ్ ఫీజ్ నిమిత్తం 18వేల రూపాయల ఆర్థిక సాయం పంపించగా స్థానిక నాయకులు శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తర్రె మనోహర్, గంగ నర్సయ్య, అభిలాష్, లచ్చిరెడ్డి, శ్రీనివాస్, మహేష్, వెంకటేషంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్‌ఎస్ నాయకుడు

**కేకే ఆధ్వర్యంలో పలువురు నాయకుల చేరిక**



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:**

బిఆర్‌ఎస్ నాయకుడు భీమవరం శ్రీనివాస్ కాంగ్రెస్ గూటిలో చేరారు. శనివారం సిరిసిల్ల పట్టణం శివనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు కార్యకర్తలతో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఎల్లె లక్ష్మినారాయణ, ఆకునూరి బాలరాజు, వేలుముల తిరుపతి రెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సామల దేవదాస్ తదితరులున్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలకు పలు సూచనలు చేసారు. అదే విధంగా మండలంలోని మచ్చర్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను తహసిల్దార్ సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి వంట కార్మికులకు పలు సూచనలు చేసారు. ప్రభుత్వ మెనూను ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు.

# మహిళా సాధికారతకు ప్రతీ ఒక్కరూ మద్ధతు ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి మహిళ సాధికారత సాధించే అంశంలో ప్రతీ ఒక్కరూ తమవంతు మద్ధతు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 24న నిర్వహించే జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి పాల్గొని, తమవంతు పూర్తి మద్ధతు తెలుపుతూ సంతకం చేశారు. అనంతరం మహిళా సాధికారత, బాలికా దినోత్సవం, బేటీ బచావో బేటీ పడావో గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, డిఆర్‌డిఓ శ్రీధర్, డిపిఓ చంద్రమౌళి, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, తహశీల్దార్, ఇతర జిల్లా అధికారులు, డిహెచ్‌ఈడబ్ల్యూ కో ఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్



జె.సుచరిత, సిహెచ్.స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యారాణి, అకౌంటెంట్ ఎం.సమత తదితరులు పాల్గొని సంతకాలు చేశారు.

# హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేద్దాం

**- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో జమ్మికుంట, హుజురాబాద్ రెండు మున్సిపాలిటీతో పాటు కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక ఐదు మండలాల ప్రభుత్వ అధికారులతో శనివారం సాయంత్రం హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యలయంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి హుజురాబాద్ ఆర్డీవో రాజు, ఎమ్మార్వో విజయ్‌కుమార్, అగ్రికల్చర్, విద్యుత్, హెల్త్, పంచాయితీరాజ్, పలు శాఖల అధికారులు హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మున్సిపాలిటీల వారిగా, మండలాల వారిగా సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు అందరు సహకరిస్తే.. కలిసికట్టుగా పనిచేసి, హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలలో, మండలాలలో ఏ విభాగంలో సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు. ఎలాంటి అధికార ఒత్తిళ్లకు లొంగకుండా అధికారులు, ఉద్యోగులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఒక్కో ప్రభుత్వ విభాగంతో ప్రతినెల రివ్యూ సమావేశం ఏర్పాటు చేసుకుందామని, ఆ సమావేశంలో ఎలాంటి సమస్యలైన చర్చించుకుందామని ఆయన అన్నారు. జనరల్ బాడీ సమావేశంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, అధికారులు ప్రజా సమస్యలపై సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పారిశుద్యంపై దృష్టి సారించాలన్నారు. అధికారులు శ్రమిస్తేనే నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేసారు. ఈ సమవేశంలో మున్సిపల్ కమీషనర్లు సమ్మయ్య, శ్రీనివాస్, ఐసిడిఎస్, వెటర్నరి, దేవాలయ, ఆర్అండ్‌బి, ఆర్టిసీ, మిషన్ భగీరథ, విద్య, ఫారెస్టు, ఎక్సైజ్, ఇరిగేషన్ డిపార్టమెంట్ల అధికారులు పాల్గొన్నారు.

# కరకట్ట ముంపు భూముల పరిశీలన

**- నష్టపరిహారంపై ప్రభుత్వానికి విన్నవిస్తా**

**- ఎస్‌టిఎఫ్ ప్లాంట్ సందర్శించిన కేకే మహేందర్ రెడ్డి**

**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:** మిడ్ మానేరు రిజర్వాయర్ కోసం నిర్మించిన కరకట్ట వల్ల ముంపుకు గురవుతున్న భూములను శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి పరిశీలించారు. కరకట్ట కింద దళితులకు చెందిన 100 ఎకరాల భూమి ముంపునకు గురవుతుంది. అలాగే 200 ఎకరాలు ఇతర వర్గాలకు చెందింది కూడా ముంపులో ఉంది. ప్రతి వర్షాకాలం భారీగా వరదలు వచ్చినప్పుడల్లా కరకట్ట నుంచి శాంతినగర్ వరకు నీరు నిలిచి పెద్ద చెరువు అవుతుందని, ముంపునకు గురవుతున్న భూములను తీసుకొని నష్టపరిహారం చెల్లిస్తామని గతంలో కెటిఆర్ హామీ ఇచ్చి ఒక ఎకరానికి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని రైతులు కేకే మహేందర్ రెడ్డి సంప్రదించి, భూములకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేయడంతో రైతుల విజ్ఞప్తి మేరకు కేకే మహేందర్ రెడ్డి శనివారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం చెల్సిఆ్తమని హామీ ఇచ్చిన కెటిఆర్ ఒక రూపామయి కూడా చెల్లించడం లేదని అన్నారు. సిరిసిల్లలోని వరద మొత్తం తుమ్మలకుంట నుంచి కరకట్ట వరకు వచ్చి ఇక్కడ నుంచి వెళ్లే దారి లేక అలాగే నిల్వ ఉండి బ్యాక్ వాటర్‌గా పొలాలను ముంచి వేస్తుందని



తెలటిపారు. దీంతో దాదాపుగా 300 ఎకరాలు ముంపునకు గురై రైతులు పంలు వేసుకోలేక నష్టపోతున్నారని అన్నారు. ఈ భూములకు రైతులకు నష్టపరిహారం చెల్లించి, ప్రభుత్వం తీసుకునేలా, ఇందుకోసం ప్రభుత్వ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం చెల్లించేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే సిరిసిల్ల శాంతి నగర్‌లోని శివారులో నిర్మిస్తున్న ఎస్‌టిఎఫ్ ప్లాంట్‌ను సందర్శించి, పనులు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, వైద్య శివ ప్రసాద్, ఆకునూరి బాలరాజు, గడ్డం నరసయ్య, ఎల్లె లక్ష్మినారాయణ, గోనే ఎల్లప్ప, కంసాల మల్లేశం, ఆకునూరి అశోక్, జగిరి వేణు, సుల్తాన్, బాలరాజు తదితరులున్నారు.

# రైతులకు సాగునీరు అందించండి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**- హన్మకొండ కలక్టరేట్ రివ్యూ మీటింగ్‌లో.. అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నేల తల్లిని నమ్ముకుని, వ్యవసాయం చేసి అందరికి పట్టేడన్నం పెట్టే రైతన్నలు ఉంటారు కానీ.. కాంగ్రెస్ రైతులు, బిఆర్ఎస్ రైతులు, బిజెపి రైతులని రైతుల జీవితాలతో ఆడుకోకుండా రబీ సీజన్ వరినాట్లు ప్రారంభమయ్యాయని, హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని అనేక గ్రామాలలో రైతులు సాగునీరు కోసం ఎదురుచూపులు చూస్తున్నారని, తక్షణమే నీరు విడుదల చేయాలంటూ హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అధికార యంత్రాంగానికి తన బాధలను ఎకరువుపెట్టారు. శనివారం హన్మకొండ కలక్టరేట్‌లో జరిగిన అన్ని ప్రభుత్వ శాఖల రివ్యూ మీటింగ్‌కు హజరై కౌశిక్‌రెడ్డి రైతాంగ సమస్యలపై జిల్లా కలెక్టర్ ద్వారా అధికార ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. మండలంలోని నేరేళ్ల, శ్రీరాములపల్లి, అంబాల, గునిపర్తి, మాదన్నపేట, శనిగరం, గోపాల్‌పూర్, బత్తివానిపల్లి, లక్ష్మిపూర్ 10గ్రామాలకు 22ఎ, 22బి కాల్వల సాగునీరు వస్తున్నాయని వెంటనే కెసి కెనాల్ షట్టర్‌లు ఎత్తి రైతులకు నీరు అందించాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. కెసి కెనాల్ కాల్వ మరమ్మత్తులకు 26కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు. కమలాపూర్ మండలంలో పేరుకుపోయిన చిరకాల సమస్యలు ఆర్టిసీ బస్టాండ్ వసతి లేదని, 2కోట్ల నిధులు కేటాయించాలని, చెక్‌డ్యాంలు నీటి ప్రవాహాలకు ధ్వంసమైపోయాయని, వాటి మరమ్మత్తులను నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే చేపట్టాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సమావేశంలో అధికారులకు విజ్ఞప్తి చేసారు. మరికొన్ని చెక్‌డ్యాంలు సరిగ్గాలేవని వాటికి మరమ్మత్తులు చెయ్యాలని అన్నారు. కమలాపూర్‌లో 320, మర్రిపల్లిగూడెంలో 50, గూడురులో 50, గృహ నిర్మాణాలు తక్షణమే చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు. ఉప్పల్ ఆర్‌వోబి బ్రిడ్జిని వెంటనే పనులు పూర్తిచేసి, ప్రజలకు రవాణాకు అంతరాయం కలగకుండా



చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సమావేశంలో డిమాండ్ చేసారు. కమలాపూర్ మండలంలో నెలకొన్న వివిధ ప్రజ సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవచూపాలని కౌశిక్‌రెడ్డి కోరారు. హుజురాబాద్‌లో పైలేట్ ప్రాజెక్టు కింద తీసుకువచ్చిన దళితబంధు పథకంలో రెండో విడుత డబ్బులను లబ్దిదారులకు వెంటనే విడుదల చేయాలని, ఇప్పటికే 1500-2000మంది అకౌంట్లలో దళితబంధు రెండోవ విడుత దళిత డబ్బులు జమ అయి ఉన్నాయని, వాటిని బ్యాంకర్లు ఫ్రీజ్ చేసారని, వెంటనే ఫ్రీజ్‌ను ఎత్తివెయ్యాలని, లబ్దిదారులకు ఆ సొమ్ము ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కౌశిక్‌రెడ్డి రివ్యూ మీటింగ్‌లో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. కరీంనగర్ జిల్లా నుండి కమలాపూర్ మండలం కొత్త జిల్లాల ఏర్పాటుతో హన్మకొండ జిల్లా పరిధిలోకి వచ్చినప్పటి నుండి కమలాపూర్ మండలాన్ని అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ రివ్యూ సమావేశంలో పలు శాఖల ఉన్నతాదికారులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సమస్యల పరిష్కారానికి లిఖిత పూర్వకంగా వినతిపత్రాలు సమర్పించారు.

# గడువులోగా సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి

**- రైస్ మిల్లు తనిఖీ - అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** నిర్ధిష్ట గడువులోగా సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించేలా మిల్లులు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సూచించారు. శనివారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని రైస్ మిల్లును ఆకస్మీకంగా ఆయన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌సీఐకి రైస్ మిల్లరులు సరఫరా చేయాల్సిన బియ్యం ఈ నెల 31 గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ రోజు నుంచి రోజువారీగా లక్ష్యం కేటాయించుకుని బియ్యం సరఫరా ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వేగంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు ఎఫ్‌సీఐకి బియ్యం నిల్వలు చేరేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికి ఎఫ్‌సీఐకి సీఎంఆర్ కోటాను చేరవేయాల్సి ఉండగా, మిల్లింగ్ ప్రక్రియ పెండింగ్‌లో ఉందనీ, దానిని పునరావృతం కాకుండా మిల్లర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిల్లులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి,మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు తదితరులు ఉన్నారు.





# మంత్రి ఉత్తమ్‌కుమార్‌ను కలిసిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఉమ్మరి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువా ్వడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాడి కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి గురించి చర్చించగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని కౌన్సిలర్స్ పిప్పరి రాజేష్, రాజేశ్వర్‌గౌడ్, మర్రి సహదేవ్, నాయకులు కేసుల సురేందర్‌లున్నారు.

# అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా రామనామ జపం, ఊరేగింపు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ మైదానం నుండి అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ అవగాహన ఊరేగింపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. వావిలాలపల్లిలోని విద్యాసంస్థల కేంద్ర కార్యాలయం వరకు కొనసాగిన ఊరేగింపు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం హిందువుల చిరకాల స్వప్నం అని, ధర్మ రక్షణకు ఒక గొప్ప వేదిక అని అన్నారు. ఈనెల 22వ తేదీన యావత్ భారతావనికి ఒక గొప్ప పండుగ అని, భారతదేశ వ్యాప్తంగా ఉత్సవంగా జరుపుకుంటారని చెప్పారు. మనందరం సైతం స్వామి వారి యొక్క భవ్యమైన మందిర ప్రారంభోత్సవంలో పరోక్షంగా పాల్గొంటూ వారికి ఇష్టమైన హనుమాన్ చాలీసా పారాయణాన్ని చేసి సుఖసంతోషాలను పొందాలని చెప్పారు. ప్రారంభోత్సవ విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయాలని, శనివారం నగరంలో సుమారు 400 మంది విద్యార్థులతో అవగాహన ర్యాలీని పాఠశాల పరిసరాల్లో నిర్వహించి వ్యాపింపచేశామని చెప్పారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు చేసిన జై శ్రీరాం.. జై శ్రీరాం, శ్రీరామ జయరామ జయ జయ రామ నినాదాలు చాలా ఆకర్షింప చేయడమే కాకుండా భక్తి భావాన్ని పెంపొందించాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు రామ, లక్ష్మణ, సీతా, హనుమాన్ వేషధారణలో విచ్చేసి ఆధ్యాత్మిక వాతావరాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు చేసిన లవకుశ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం**

**- 10 ఫీట్ల ఎత్తులో సైతక అయోధ్య రామాలయం ప్రదర్శన**

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** 500 ఏళ్ల నిరీక్షణ, హిందువుల చిరకాల స్వప్నం అయోధ్య శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఈనెల 22వ తేదీన జరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్‌లోని మహిమాన్విత అమ్మవార్ల దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో ఇప్పటికే అలంకరించగా, పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయనున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 22 సోమవారం ఉదయం 9 గంటలకు రామనామ సంకీర్తన, శ్రీ రామరక్షాస్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, ఉదయం 10 గంటల నుండి శ్రీ సీతారామచంద్రస్వామి వారి అభిషేకం, శ్రీ సీతారామచంద్ర, మన్యు సూక్త హోమం-పూర్ణాహుతి చేపట్టనున్నారు. అయోధ్య రాముని కోసం శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాల్లో సమస్త హిందూ బంధువులు, రామ భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

**అయోధ్య రామాలయ సైతక శిల్ప ప్రదర్శన..**

కరీంనగర్‌కు చెందిన సైతక శిల్ప కళాకారుడు(సాండ్ ఆర్టిస్ట్) ఆకుల వెంకటేష్ చే 10 ఫీట్ల ఎత్తు, 15 ఫీట్ల వెడల్పుతో ఎలాంటి రసాయనాలు వాడకుండా తయారు చేసే అయోధ్య రామమందిర సైతక శిల్పాన్ని శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రదర్శించనున్నారు. ఇందుకు గాను ఇప్పటికే పనులు ప్రారంభం కాగా, ఆదివారం సాయంత్రంలోగా పూర్తి అయ్యి, 22 సోమవారం భక్తులు తిలకించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు, అలాగే 22 తేదీలో జరిగే పూజ కార్యక్రమాల అనంతరం 23 మంగళవారం నుంచి అందులో వాడిన ఇసుకను భక్తులకు వితరణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కరీంనగర్ వార్త

## మాజీ ఎమ్మెల్యే శోభను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :** చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భర్త గాలన్న అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లి తన స్వగ్రామంలో గాలన్న అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అంత్యక్రియల్లో పాల్గొని గాలన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జర్నలిస్టులు సమాజాన్ని మేలుకొలుపు దిశగా వార్తలు ప్రచురించాలి

**- తాను చిన్న వయస్సులో ఉన్నప్పుడు వార్త దినపత్రికను ప్రతి రోజూ చదివే వాడిని**

**- తెలుగు జాతీయ వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జర్నలిస్టులు సమాజాన్ని మేలు కొలిపే దిశగా వార్తలు ప్రచురించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తాను బాల్య వయస్సులో ఉన్నప్పుడు ప్రతి రోజూ వార్త దినపత్రికను చదువుకునేవాడనని, పాత్రికేయులతో తన చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వంచేపడుతున్న అనేక సంక్షేమ థకాలు, ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, అదేవిధంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు నిలవాలని, అంతేగాకుండా సమాజంలో వెనెద వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందించి పాత్రికేయులు వారి పక్షాన నిలబడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి చీఫ్ బ్యూరో గద్దం రవీందర్, స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్, గోదావరిఖని ఆర్‌సి నాయిని మధునయ్య, మంథని ఆర్‌సి కొమురోజు చంద్రమోహన్, అనుముల అనంత రెడ్డి, చెరుకు శంకరయ్య, భాస్కర్, ప్రదీప్, కత్తెర్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నా న్నరు.

### తమ పదవీకాలం పొడిగించాలంటూ

# సర్పంచ్‌ల వినతి పత్రం

**అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆవేదన**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తమ పదవీ కాలం పొడిగించాలని, రాబోవు నూతన సర్పంచ్ ఎన్నికల వరకు తమనే ఇంచార్జీ సర్పంచ్‌లుగా కొనసాగించాలని కోరుతూ చిగురుమామిడి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఎంపిడీఓ నర్సయ్య, ఎంపీఓ శ్రవణ్‌కుమార్‌లకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులు రాక, అప్పులు తీసుకువచ్చి పనులు చేయించిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. తాము గెలిచిన పీరియడ్ కాలంలో 8నెలల వరకు కూడా చెక్ పవర్ ఇవ్వలేదని, గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎంపి, ఎంపిటీసీ ఎన్నికల సమయం వరకు తమ అమూల్యమైన సమయం వృధా అయిందని, కరోనా సమయంలో కూడా రెండు సంవత్సరాల పాటు ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా కష్టాలు పడాల్సి వచ్చిందని అన్నారు. 1994లో అప్పటి ప్రభుత్వం సర్పంచ్‌లకు 2సంవత్సరాల పాటు పర్సన్ ఇంచార్జీలుగా పదవీ కాలం పెంచారో అదే విధంగా తమ పదవీ కాలం కూడా పెంచాలని, మరో కొద్ది రోజుల పాటు తమ గ్రామాల ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని వినతి పత్రంలో ప్రభుత్వాన్ని అధికారుల ద్వారా కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సన్నీళ్ల వెంకటేశం, గోలి బాపురెడ్డి, బెజ్జంకి లక్ష్మన్, సుద్దాల ప్రవీణ్‌కుమార్, ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు నాగెల్లి లక్ష్మారెడ్డి, పీచు సత్యనారాయణరెడ్డి, అందెస్వామి, పిట్టల శ్రీనివాస్, చెప్యాల శ్రీనివాస్, గుంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### బాధిత విద్యార్థి కుటుంబానికి

## ఆర్థిక సాయం, బియ్యం అందజేత

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థి దూల వైష్ణవి తండ్రి దూల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న కళాశాల అధ్యాపకులు బాధిత విద్యార్థి కుటుంబాన్ని వారి స్వగృహంలో పరామర్శించి ఏడు వేల రూపాయల ఆత్మీయ ఆర్థిక సాయాన్ని శనివారం రోజున అందించారు. వారితో బాటుగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థినీ, విద్యార్థులు కూడా 25 కిలోల బియ్యాన్ని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్ కుమార్, అధ్యాకులు ఆర్షం జనార్ధన్, మహేందర్, కృష్ణమోహన్, అనిత, మమత, స్వరూపరాణి, కవిత, రవికుమార్, గోవర్ధన్‌రెడ్డి, లైబ్రేరియన్ శ్రీనివాస్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ అమర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన కాంట్రాక్టు కార్మికులు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్‌ను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు కలిశారు. ఈసందర్భంగా గులాబీ పువ్వులు అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేసి కోరారు. కలిసిన వారిలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీను, బి.మధుతోపాటు నర్సరీ, ఎస్అండ్‌పిసి, బెల్ట్ క్లీనింగ్, సేల్ పికింగ్, రోడ్డు క్లీనింగ్, హౌస్ కీపింగ్, సివిక్, ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి కులస్థులు..



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండల కేంద్రానికి చెందిన మాల కులస్థురాలు రెడ్డిమల్ల నాగమ్మ ఇటీవల మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన మాల కులస్థులు శనివారం ఆమె కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని తీర్మానం చేసుకుని 10వేలు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భానుచందర్, మాల సంఘ ఉపాధ్యక్షులు భోగం శ్రీజన్, ప్రధాన కార్యదర్శి వోరెం సురేష్, సహాయ కార్యదర్శి అభిషేక్, కోశాధికారి రెడ్డిమల్ల రమేష్, సలహదారు ఓరెం సాగర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నవోదయ అర్హత పరీక్ష.. 262మంది హాజరు



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ పాత జిల్లా వ్యాప్తంగా శనివారం నాడు జరిగిన జవహార్ నవోదయ విద్యాలయం 2024-25 విద్యాసంవత్సరం ఆరో తరగతిలో ప్రవేశం కోసం హుజురాబాద్ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతగా జరిగినట్లు బ్లాక్ లెవల్ అబ్జర్వర్, హుజురాబాద్ యంఈవో కేతిరి వెంకట్ నర్సింహరెడ్డి తెలిపారు. హుజురాబాద్ డివిజన్‌లో నవోదయ పరీక్ష కోసం 375మంది విద్యార్థినీ, విధ్యార్థులు దరఖాస్తులు చేసుకోగా, పరీక్షకు 262 మంది విద్యార్థినీ, విధ్యార్థులు హజరైనట్లు తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాలలో ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా మందుస్తుగా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేసినట్లు అబ్జర్వర్ తెలిపారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలో జిల్లా విభజనలో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలుగా విడిపోయినప్పటికి నాలుగు నవోదయ విద్యాలయాలు జిల్లాకు ఒకటి చొప్పున ఉండవల్సిందిపోయి, ఒకే నవోదయ విద్యాలయం ఉండడంతో ప్రతి యేటా విధ్యార్థులు నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఏరియాలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలి

**డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలని డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్ అధికారులకు సూచించారు. శనివారం పర్సనల్ విభాగం అధికారులతో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియాలో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, సిఎంపిఎఫ్, హెచ్‌బిఎల్ ఆర్ఎస్, మెడికల్ కార్డ్స్, క్వార్టర్ల కేటాయింపు, ఉద్యోగుల క్రమశిక్షణ చర్యలు, నామినేషన్ ఫారాలను పూర్తి చేయించడం, పదోన్నలు, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమయంలో పేర్లు పంపించేటప్పుడు ఖచ్చితంగా నిబంధనల ప్రకారం అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలనలు జరిపి ప్రతిపాదించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, డివైపిఎంవేణుగోపాల్, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ బయరాజ్, అన్ని గనుల, డిపార్ట్‌మెంట్ ఐస పర్సనల్ విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి..



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటి పరిధీలోని మోత్కులగూడెంకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు జమ్మికుంట మాజీ ఉప సర్పంచ్, మాజీ కౌన్సిలర్ పొనగంటి శంకరయ్య ఇటీవల మృతి చెందగా జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. దశ దిన కర్మకు హజరై మృతురాలి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఎండి. సలీం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గాన్ని అభినందించిన పాపయ్యపల్లి సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య..



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అభినందనలు తెలిపి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పాపయ్యపల్లి గ్రామం ఒకప్పుడు ఉమ్మడి గ్రామపంచాయతీ అయిన బిజిగిరి షరీఫ్ లో ఉన్న పాపయ్యపల్లి గ్రామాన్ని అప్పుడు ఉన్న ప్రభుత్వ 2018లో గ్రామాల పునర్విభజనలో భాగంగా పాపయ్యపల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీ ఏర్పాటు చెందిందన్నారు. నూతన గ్రామపంచాయతీ మొట్ట మొదటిసారిగా అవకాశం కల్పించి నన్ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గం గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తో పాటు గ్రామంలో, వార్డుల్లో సిసి రోడ్లు నిర్మించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెకారి రాము, గుండెకారి సరోజన, మీసాల శంకర్, అరెపల్లి స్వరూప తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజుపేటలో సీసీ రోడ్డు ప్రారంభం

**మంగపేట జనవరి20, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో మంజూరు చేసిన సీసీ రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లెపల్లి శివప్రసాద్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. మంత్రి సీతక్కతోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యమన్నారు. అధికారంలోకి వచ్చి నెల రోజుల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పాలనకు ఇదే నిదర్శన మన్నారు వల్లేపల్లి శివప్రసాద్. మంగపేట మండలంలోని మూరుమూల గ్రామాలకు మంత్రి సీతక్క చొరవతో బస్సు సౌకర్య ం కల్పిస్తున్నారని, అదే విధంగా మారుమూల గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా మన్నామన్నారు. త్వరలోనే ఆదివగా అడుగులు పడనున్నట్లు శివప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సార్‌ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి, సింగిల్‌విండో డైరెక్టర్ కోడం బాలక్రిష్ణ, గంటా సునీత రామారావు, పల్లికొండ యాదగిరి, చౌళం వెంకటేశ్వర్లు, తుమ్మూరి రాంరెడ్డి, పొట్టు సమ్మయ్య, చంద్రర్లపాటి శ్రీనివాస్, తుమ్మల ముఖర్జి, ఆలపాటి శ్రీను, అనువుల రాఘవరెడ్డి బొనుగు హన్మంతరావు, పుల్లారావు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# నిరుపేద కుటుంబానికి పద్మశాలి కులస్థుల ఆర్థిక సాయం..



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రంనకు చెందిన గాజుల రాజేందర్ (50) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి రాజేందర్ గత 30 ఏళ్ళుగా అద్దె ఇంట్లో ఉంటూ స్థానిక మార్కెట్ వద్ద టీ కొట్టు పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. స్వంత ఇల్లు లేక పోవడంతో అతని మృతదేహాన్ని స్థానిక స్మశాన వాటిక ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఉంచి కుటుంబ సభ్యులు, బంధువులు చందాలు వేసుకుని అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబం పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుగా విలపించగా పద్మశాలి కుల సంఘం సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కులస్థులు 11 వేల ఆర్థిక సాయం చేశారు. అలాగే పద్మశాలి కులస్థులు రాజేందర్ కుటుంబాన్ని తోచిన సాయంతో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివ శంకర్, పట్టణ శాఖ అధ్యక్షులు బైరి దశరథం, ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, కులస్థులు తుమ్మ రాజు, బైరి సహదేవ్, రాజేశం పాల్గొన్నారు.

# కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వైద్య బృందం..



కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం వైద్యుల బృందం సందర్శించారు. కాయకల్పలో భాగంగా కమలాపూర్ సామాజిక ఆరోగ్యం కేంద్రంలోని అన్ని వార్డులను పరిశీలించారు. వైద్యులు మరియు సిబ్బంది అందిస్తున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హస్పటల్ లోని అన్ని విభాగాలను పరిశీలించి రోగులకు అందిస్తున్న హస్పటల్ మెడిసిన్ రూమ్ ని పరిశీలించారు. హస్పటల్ ఆవరణలో పరిశుభ్రతను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం జాఫర్‌ఘడ్, సూపరిండెంట్ డాక్టర్ చంద్రమౌళి, కమలాపూర్ సూపరిండెంట్ డాక్టర్ నరేష్, డ్యూటి డాక్టర్ రవి, డాక్టర్ భాను చందర్, డాక్టర్ విజిత, విరాట్, లక్ష్మికాంత్, రాజు, హెడ్ సిస్టర్ జ్యోతి, స్టాఫ్ నర్స్ లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**
లయన్స్ క్లబ్ సేవలు సమాజహితానికి ఎంతగానో తోడ్పడుతున్నాయని ములుగు జిల్లా అటవీ డివిజన్ అధికారి జోగిందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు లయన్స్ క్లబ్, సికింద్రాబాద్ వివేకానందపురం లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా శనివారం నిర్వహించిన రక్తదాన శిభిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేయడంతో మరొకరికి ప్రాణ దానం చేసిన వారవుతారని తెలిపారు. రక్తదానం చేయడంతో ప్రజలు ఆరోగ్యంగా తయారవుతారని అందుకే ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానందపురం క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు, ములుగు క్లబ్ ప్రసిడెంట్ డా. పూజారి రఘు, చంచు రమేష్, కొండి సాంబశివ, తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కెటిఆరే కారణం

**- బతుకమ్మ చీరల్లో వంద కోట్ల దోపిడీ**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కెటిఆర్ కారణమని, బతుకమ్మ చీరల్లో 100 కోట్ల దోపిడీ జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆరోపించారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నేత కార్మికులకు న్యాయం చేయని కెటిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంతో యుద్ధం చేసి బకాయిలు తెప్పిస్తా అని హామీలు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. నేత కార్మికులకు బతుకమ్మ చీరల పేరుతో ప్రభుత్వ ఆర్డర్లు ఇప్పించి, చేనేత రంగాన్ని అభివృద్ధి చేస్తున్న అని చెప్పి కమిషన్లు దోచుకోవడానికి కెటిఆర్ కొత్త పథకాలు తీసుకు వచ్చారని అన్నారు. బతుకమ్మ చీరల ఉపాధితో కార్మికులకు కేవలం నాలుగు నెలలు మాత్రమే



పని దొరికి, మిగతా నెలలు కార్మికులు పనులు లేకుండా ఉన్నారని అన్నారు. మ్యాక్స్ సొసైటీల పేరుతో ఎన్నో కోట్లు దోచుకున్నారని తెలిపారు. చేనేత కార్మికులకు రావాల్సిన 275 కోట్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డిలు నేతన్నల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉంటుందని, చేనేత వస్త్ర పరిశ్రమను కాపాడుతుందని పేర్కొన్నారు. కార్మికులకు రావాల్సిన బకాయి బిల్లులను అందేలా చొరవ తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్; మండల నాయకులు మోర లక్ష్మిరాజం, సామల గణేష్, మోర రాజు, ఎంపిటిసి బైరినేని రాము, జిల్లా యూత్ నాయకులు మునిగల రాజు, చుక్క శేఖర్, ఆరెపల్లి బాలు, నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఇక్బాల్, మండల యూత్ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, ముక్క శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి న్యాయం జరుగుతుంది

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి**

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు సరైన సమయంలో పార్టీలో సముచిత న్యాయం జరుగుతుందని కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వైట్ హౌస్‌లో భారీ ఎత్తున యువకులు కాంగ్రెస్ నాయకులు సత్తుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ



సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి పాత, కొత్త అందరూ కలిసిపోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను గడప గడపకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని ప్రతీ కార్యకర్త భుజాన వేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా ఉండి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు వైద్య శివ ప్రసాద్, మోర లక్ష్మిరాజం, మోర రాజు, ఎంపిటిసి బైరినేని రాము, మునిగల రాజు, చుక్క శేఖర్, సత్తు శ్రీనివాస్, మందాటి తిరుపతి యాదవ్, బాలు, పరశ రాములు, భరత్, ఎగుర్ల ప్రశాంత్, వాసు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పండ్లు, బియ్యం, దుప్పట్లు, నిత్యావసర వస్తువుల వితరణ

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్‌లో గల 17వ పోలీస్ బెటాలియన్‌కు చెందిన సి కంపెనీ సిబ్బంది, అధికారులు (ఆర్‌సి కోర్సు) ఆన్యువల్ రిఫ్రెష్ కోర్సులో భాగంగా తంగళ్ళపల్లిలోని ఉన్నటువంటి శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ - లగిశెట్టి విశ్వనాథం స్మారక వృద్ధాశ్రమాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా 17వ బెటాలియన్ కమాండెంట్ ఎస్.శ్రీనివాస రావు సూచనల మేరకు ఆశ్రమంలో గల వృద్ధులకు పండ్లు, బియ్యం, దుప్పట్లు, నిత్యవసర



వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ ఎం.పార్థ సారథి రెడ్డి మాట్లాడుతూ పోలీసు అంటేనే సేవాభావంతో ఉంటారని, తమవంతు సహాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు వారితో పోలీస్ సిబ్బంది కాసేపు గడపటం జరిగిందని, వారికి ఎలాంటి సహాయ, సహకారాలు కావాలన్న పోలీసు శాఖ నుంచి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు పి.శ్రీనివాస్, సిహెచ్.నేమాజీ, పోలీస్ బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

ఫిబ్రవరి 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాల జెఏసి సమావేశం కె.విశ్వనాథ్ అధ్యక్షతన శనివారం జరిగింది. కార్మిక సంఘాల నాయకులు కదారి సునీల్, వేల్పుల కుమార స్వామి, కె.విశ్వనాథ్, ఇ.నరేష్, రామన్నలు



పాల్గొని మాట్లాడారు. ఉపాధి అవకాశాలు లేక, కనీస వేతనాలు రాక, కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. మోదీ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు అందరూ పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30 వరకు అన్ని పరిశ్రమల్లో యాజమానులకు, అధికారులకు సమ్మె నోటీసులు ఇవ్వాలని, రౌండ్ టేబుల్ సమావేశాలు, జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులను చైతన్య పరచాలని అన్నారు.

## మృతుని కుటుంబానికి చెక్ అందజేత

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** పోతుగల్ గ్రామానికి చెందిన జంగం శ్రీనివాస్ గత రెండు నెలల క్రితం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుని కుటుంబానికి 5లక్షల రూపాయల చెక్ మంజూరు కాగా, ముస్తాబాద్ సెస్ కార్యాలయంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మృతుని కుటుంబానికి చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, సింగ్ విండో చైర్మన్ తన్నీరు బాపు రావు, ధ్యావతి పందరీ, ఎడి మహేందర్, ఎఇ విష్ణు తేజ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## 22న మాంసాహార దుకాణాలలో

**మాంసం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని వినతి**



*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ జరుగనున్న నేపథ్యంలో జీవహింస చేయకుండా ఉండాలని భావిస్తున్నామని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు అన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. దేశ ప్రజలంతా సుఖ శాంతుల కోసం కనుల పండుగా శ్రీరామ గుడిని ప్రారంభిస్తున్న వేళ ఈ పండుగ సంపూర్ణంగా కొనసాగించేందుకు మూగ జీవులను వధించకుండా, మాంసాహార దుకాణాలలో ఎలాంటి జీవిని వధించకుండా, మాంసం విక్రయాలు జరకుండా చర్యలు తీసుకోవాలని ఈ వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి, భజరంగ్ దళ్ బాధ్యులు అయోధ్య రవీందర్, మ్యాడగోని రవీందర్, అడిగొప్పుల రాజు, మ్యాడగోని అరవింద్, కందుగుల ఆకాష్ కుమార్, పొనగంటి శశికాంత్, ఎరుకల సుధీర్ తదితరులున్నారు.

## గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు ఈ నెల 24 వరకు పొడగింపు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కోసం దరఖాస్తు గడువు ఈ నెల 24 వరకు పొడగించటం జరిగిందని కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ ఎం.రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5లక్షలకు మించరాదని, దరఖాస్తుతోపాటు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, లేటెస్ట్ కుల, ఆదాయ ధ్రువ పత్రాలు, ఆధార్ కార్డు, ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్, డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 0878-2268686లో బిసి స్టడీ సర్కిల్ నూతన భవనం, కరీంనగర్ కార్యాలయంలో ఆఫీస్ వేళల్లో సంప్రదించాలని సూచించారు.

## పెద్దపల్లి మండల స్థాయి గణిత ప్రతిభా పాటవా పోటీ



*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ గణిత ఫోరం పెద్దపల్లి జిల్లా విభాగం వారి సూచనల మేరకు శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున మండల స్థాయి గణిత ప్రతిభా పాటవా పోటీలను పెద్దపల్లి జడ్పిహెచ్ఎస్‌లో నిర్వహించారు. తెలుగు, ఆంగ్ల మాధ్య మాల నుంచి 40 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో తెలుగు మాధ్యమంలో డి.శృతి, ఎన్.అభిరామ్, ఎ.వర్షిత, ఆంగ్ల మాధ్యం నుంచి ఓ.రేఖ, ఎస్.సంజయ్ కుమార్, ఆర్.వర్షిణిలు తమ ప్రతిభ కనబరిచారు. మండల విద్యాధికారి టి.సురేందర్ కుమార్ ఈ సందర్భంగా విజేతలను అభినందించి, జ్ఞాపకలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని గుండి గ్రామ అక్షర హైస్కూల్ ఆద్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమహజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన మార్గాలను అనుసరించి ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చిన్న వయసులోనే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని నిరంతరం వాటి కోసం కృషి చేయాలని సాంఘికమద్యమాలకు దూరంగా ఉండాలని వాటిని ఉపయోగించడం వల్ల జీవితంలో విలువైన సమయం వృదా అయిపోతుందని తెలిపారు. గృహహింస, వరకట్నం, ఆన్‌లైన్ నేరాలపైన ఆడపిల్లలకి ఆవగాహన కలిగి ఉండాలని సామాజిక మాద్యమాల్లో ఫోటోస్, వీడియోస్ పోస్టు చేయకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలకు ఏదైనా సమస్యలు వస్తే వెంటనే అందుబాటులో ఉన్న పోలీస్‌స్టెషన్‌లో సంప్రదించాలని తెలిపారు. సమాజంలో ఆడపిల్లలు ఆర్థికంగా ఎదగాలని వరకట్నం ఇవ్వడం తీసుకోవడం నేరమని వరకట్న నిర్మూలనకు బావితరాలు కృషి చేయాలని కోరారు చిన్నతనం నుంచే ఏర్పరుచుకున్న క్రమశిక్షణే జీవితంలో ఉన్నతమైన శిఖరాలకు చేరవేస్తుందని సూచించారు. న్యాయ విజ్ఞాన సదస్సు గురించి ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన అన్ని పాఠశాలల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కాగా కరీంనగర్ న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జీ కె. వెంకటేష్ మాట్లాడుతూ న్యాయ సేవాదికార సంస్థ గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలోచొప్పదండి సిఐ జి. రవీందర్, రామడుగు ఎస్సై నేరెళ్ల రమేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ మానస, ప్రవీణ్, కరీంనగర్ న్యాయవాదులు ఆల్ఫోర్స్ శ్రీ ప్రగతి జిల్లా పరిషత్ హై స్కూల్ గోపాల్‌రావుపేట విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# సిఎం రెవంత్ రెడ్డికి పాలాబిషేకం



**చొప్పదండి ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి లేదర్ పార్క్ సాదన చర్మకారుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో పాలాబిషేకం చేశారు. ఈ మేరకు డిల్లీలో కేంద్ర మంత్రులు పియూష్‌గోయల్‌కు తెలంగాణాలో లేదర్ ఇండస్ట్రియల్ నిర్మాణం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో లీడ్‌క్యాప్ ద్వారా శిక్షణ పొందిన చర్మకారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులకు పాలాబిషేకం చేశారు. గత ప్రభుత్వాలు లేదర్ పార్క్‌ను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి కృషితో మండల పరిధిలోని రుక్మాపూర్‌లో లేదర్ పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేదర్ ఇండస్ట్రియల్ సాధన, చర్మ ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘ వ్యవస్థాపక అద్యక్షులు కొత్తూరి రమేష్, జిల్లా కన్వీనర్ ఆరెల్లి నర్సయ్య, మండల కన్వీనర్ చిలుమల రాజయ్య, ఉప కన్వీనర్‌లు రామగిరి శేఖర్, రామగిరి ప్రకాష్, ఆశాపాక రమేష్, ఆరెల్లి సంపత్, రామగిరి రాజేష్, రామగిరి చంద్రయ్య, మహిళా విభాగం కనకం శ్యామలత, సత్య, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## లెదర్ పార్కు మంజూరి వినతిపై హర్షం.. కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



**చొప్పదండి ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అన్నారు. ఈమేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి డిల్లీ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం బట్టి విక్రమార్కలు తెలంగాణ రాష్ట్రంలో లెదర్ పార్కు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించిన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో 136 ఎకరాల ప్రభుత్వ భూమిని లెదర్ పార్కు కోసం మంజూరు చేయగా అప్పటి ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో లెదర్‌పార్కు మంజూరు అయిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో అప్పటి ఎంపి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే బొడిగె శోభ, సుంకె రవిశంకర్‌లు లెదర్‌పార్కు విషయాన్ని ఎక్కడ కూడా ఊసెత్తలేదని ఆరోపించారు. అప్పటి టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఇప్పటి బిజేపి ఎంపి బండి సంజయ్ దీనిపై స్పందించలేదని అన్నారు. మండల పరిధిలోని రుక్మాపూర్‌లో లెదర్ పార్కు ఏర్పాటు చేస్తే 50 వేల మందికి ఉపాది కలుగుతుందని అన్నారు. ప్రజాభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ది ఉంది అని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో రుక్మాపూర్‌లో లెదర్‌పార్కు ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ సందర్బంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ ఉపాధ్యాక్షులు గుర్రం రమేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు సంబోజి సునిల్, సీనియర్ నాయకులు మావురం రాములు, యువత నాయకులు నిజానపురం చందు, గోస్కుల కొమురయ్య, బొడిగెతిరుపతి, నూనె చందు, గుంటి స్వప్న, పెరుమాండ్ల వెంకటరమణ, జహీర్, బూస భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ విద్యార్థుల మానవహారం



**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ఈనెల 22న అయోద్యలో జరగనున్న రామమందిరం విగ్రహ ప్రతిష్ట సందర్బంగా విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆద్వర్యంలో పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి కోలాటం నృత్యాలు చేశారు. రామ లక్ష్మణ సీత హనుమ వేషదారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి విజ్ఞాన శాస్త్ర పోటీలకు విద్యార్థి ఎంపిక

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కామారి పిరిశెట్టి హర్షవల్లిక రాష్ట్రస్థాయి వర్చువల్ విజ్ఞాన శాస్త్ర పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రఘు కిషోర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో పాల్గొని ప్రథమ స్థానం జూనియర్ విభాగంలో పొందారని స్మార్ట్ రోటిమేకర్ యూసింగ్ సోలర్ ఎనార్జీ అనే ప్రదర్శన ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్బంగా సైన్స్ ఉపాధ్యాయిని గట్టు శ్రీవాణితో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.



# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**గంగాధర,ప్రభాతవార్త.**

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్ తెలిపారు. మండలంలోని ఇస్తాంపూర్ గ్రామం శివారు నుండి శుక్రవారం రాత్రి ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఎపి36వై1621 ట్రైలర్ నెంబర్ ఎపి ఎహెచ్ 1482 ను తన సిబ్బందితో కలిసి వెళ్ళి పట్టుకున్నారు. ఈ సందర్బంగా మాటాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తమని హెచ్చరించారు. ట్రాక్టర్ డ్రైవర్ దయ్యాల మహేందర్ పై కేసు నమోదు చేసినట్లుపేర్కొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భర్త గాలన్న మృతికి నివాళి

**గంగాధర,ప్రభాతవార్త.**

చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భర్త గాలన్న మృతికి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం నివాళులు అర్పించారు. గత కంత కాలంగా అనార్యోగంతో బాధపడుతున్న గాలన్న మరణించడంతో గంగాధర మండలం జెడ్‌పిటిసి సభ్యులు పుల్కం అనురాధ నర్సయ్య,నాయకులు బండిపల్లి యాదగిరి,వీర్ల నర్సింగారావు,పుల్కం గంగన్న,కర్ర విద్యాసాగర్‌రెడ్డి,సత్తుకనుకయ్య,గంగాధర్ శంకర్,గుజ్జుల బాపురెడ్డి,గడ్డం అంజయ్య,వేముల బాస్కర్,బెజ్జెంకి కళ్యాణ్,తడగొండ నర్సింగ్‌బాబు,హనుమంతు తదితరులు ప్రగాఢా సానుబూతు తెలిపారు.



# ఆదర్శరైతు మల్లికార్జున్ రెడ్డికి ఎరువాక వార్షిక ఆవార్డు ప్రధానం

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామానికి చెందిన జాతీయ స్థాయి ఆదర్శ రైతు మల్లికార్జున్ రెడ్డికి కిసాన్ మహోత్సవం 2023-24లో భాగంగా ఎరువాక ఫౌండేషన్ వ్యవసాయ వార్షిక ఆవార్డుల ప్రధానోత్సావాన్ని మల్లారెడ్డి స్కూల్ అగ్రికల్చర్ సైన్సెస్ హైద్రాబాద్‌లో నిర్వహించగా ఈ అవార్డుకు మల్లికార్జున్ రెడ్డి ఎంపికయ్యారు. ప్రకృతి వ్యవసాయ రైతులకు ఉత్తమరైతులకు శాస్త్ర వేత్తలకు అవార్డుల ప్రధానం చేయగా పద్మశ్రీ అవార్డు గ్రిహిత చింతల వెంకట్ రెడ్డి ఆవార్డును ప్రధానం చేశారు. గత రెండు రోజుల క్రిందట నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడి సైతం మల్లికార్జున్‌తో మాట్లాడారు. ఈ అవార్డు రావడంతో పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.



# వేములవాడ వార్త

# మర్రిపల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభం

## మల్లారం, మర్రిపల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**వేములవాడ, ప్రభాతవార్త.**

మర్రిపల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభం అవుతున్నాయని ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండలం మల్లారం, మర్రిపల్లి గ్రామంలో కృతజ్ఞత ర్యాలీలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. మల్లారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ జెండా గద్దెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి అహర్నిషలు కృషి చేసిన ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంత గొప్ప విజయాన్ని కట్టబెట్టిన మీకు రుణ పడి ఉంటానని అన్నారు. గతంలో ఉన్నట్టుగానే మీ ఇంటి బిడ్డగానే మీ మధ్యలో ఉంటూ మీకు సేవ చేస్తానని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేర 6లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత వారికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా అప్పులు చేసి, కనీసం మున్సిపాలిటీలకు కరెంట్ బిల్లు కట్టలేని దుస్థితిని తెచ్చిందని అన్నారు. ఇక్కడ ప్రాంత సమస్యలపై ఆందోళన చేసిన వాడిగా ఇక్కడి రైతాంగానికి మేలు జరిగే మరిపల్లి చెరువు రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు. దీని వల్ల చాలా వరకు గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా ఉంటాయని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే మొదటగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10లక్షల వరకు పెంపు జరిగిందని అన్నారు.






# ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

**వేములవాడ, ప్రభాతవార్త.**

రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ వ్యక్తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ దేవస్థానం పరిసరాలలో అనాథ పిల్లలు, పారిపోయిన పిల్లలను గుర్తించి వారికి రక్షణ కల్పించాలని, పాఠశాలలో చేర్పించాలని అన్నారు. అదేవిధంగా వృద్ధులు బిక్షాటన చేయకుండా చూడాలని తెలిపారు. ఒంటరి మహిళలు, వృద్ధుల కోసం ఎల్లారెడ్డిపేట, మండపల్లిలో వృద్ధాశ్రమం కూడా ఉన్నదని, వారిని వృద్ధాశ్రమంలో చేర్పించాలని తెలియజేశారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పున్నమి చందర్ మాట్లాడుతూ పిల్లల కోసం జువెనైల్ జస్టిస్ యాక్ట్ లోబడి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ పని చేస్తున్నాయని తెలియజేశారు. మహిళా సాధకారత కేంద్రంలో కో ఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ సఖి కేంద్రం ద్వారా హింసకు గురైన మహిళలకు కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం తాత్కాలిక వసతి పొందవచ్చని తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు 181 టోల్ ఫ్రీ నెంబర్కి కాల్ చేయవచ్చని తెలియజేశారు. పని ప్రదేశాలలో ఐసిసి కమిటీని ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఐసిసికి సమాచారం అందించటం ద్వారా కమిటీ వారి సమస్యను పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, బాలల సంక్షేమ సమితి సభ్యులు పున్నం చందర్, కాజా పాషా, వేములవాడ సిఐ కరుణాకర్, సిడిపిఓ ఎల్లయ్య, ఎసి డిపిఓ సుచరిత, ఎల్ఓ రఫీ, దేవస్థానం ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, ఎఈవోలు హరికృష్ణ, జయకుమారి, శ్రీనివాస్, ప్రతాప్, నవీన్, ఆలయ పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, సిరిగిరి శ్రీరాములు, నటరాజ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారంలో ఐఎన్టియుసి ముందుంటుంది




**యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:**

కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారంలో ఐఎన్టియుసి ముందుంటుందని యూనియన్ ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ అక్రమ్ అన్నారు. యైటింక్లయిన్కాలనీ ప్రెస్భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ఐఎన్టియుసిని ఆరు డివిజన్లలో గెలిపించినందుకు సింగరేణి కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, రిటైర్డు సింగరేణి ఎంప్లాయీస్ పిఎల్ఆర్ బోనస్ ప్రాఫిట్ షేర్స్, ఏరియర్స్ గురించి యాజమాన్యం సింగరేణి సిఅండ్ఎండితో మాట్లాడి పిఎల్ఆర్ బోనస్ ఈ నెల 21వ తేదీన, ప్రాఫిట్ షేర్స్ 19వ తారీఖు, ఏరియర్స్ వచ్చే నెల 6వ తేదీన ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాకుండా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కొత్త భూగర్భ గనులు, జైపూర్ పవర్ ప్లాంట్ ఎక్స్టెన్షన్ గురించి ఎనర్జీ సెక్రటరీకి వినతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకు ఎల్లప్పుడూ ఐఎన్టియుసి ముందుండి పని చేస్తుందని అన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు అక్బర్ అలీ, ఐరెడ్డి సంపత్ రెడ్డి, ఎట్టం కృష్ణ, పోశం శ్రీనివాస్, ప్రసాద్, దశరథం, అవినాష్, సైదులు, ప్రవీణ్ కుమార్, ప్యారేమియా, నటరాజ్, అశోక్ రెడ్డి, మసూద్ అలీ, అశోక్, ఖాజా అలీ ఖాన్, రమేష్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు ఆపదలో అండగా ఉంటాం

## - ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణా రెడ్డి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బూడిద సంతోష్ తండ్రి దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏదైనా ఆపద ఉంటే అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే కెటిఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పార్టీ పరంగా ఆదుకునేలా చొరవ తీసుకుంటామని అన్నారు. అనంతరం సాయంత్రం అందించిన రమణారెడ్డికి సంతోష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, ఎఎంసి మాజీ డైరెక్టర్ సద్ద రోజ తదితరులు ఉన్నారు.



# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ పట్టణంలోని 23వ వార్డులో 9లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాధవి మాట్లాటడుతూ ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభించలేకపోయామని అన్నారు. ఎలక్షన్లు అయిపోవడంతో పనులు ప్రారంభించామని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్ కుమార్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## - మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు



**చందుర్తి, ప్రభాతవార్త.**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని చందుర్తి మండల విద్యాధికారి శ్రీనవాస్ దీక్షితులు అన్నారు. చందుర్తి ప్రాథమిక పాఠశాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన, ఉపాధ్యాయుల బోధనలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల ప్రగతి నివేదికలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా, విశానుసారంగా, పాఠ్యాంశాల బోధన చేయాలని, విద్యార్థులలో కనీస సామర్థ్యాలతోపాటు సమగ్ర మూర్తిమత్వ వికాసం జరగాలని అన్నారు. తరగతి గదిలోనే దేశాభివృద్ధి జరుగుతుందని, తరగతి గదిలోని విద్యార్థుల విద్యా ప్రగతి దేశాభివృద్ధికి సూచికలని, తరగతి గదిలోని పిల్లల అభివృద్ధి దేశాభివృద్ధి అని, విద్యార్థులను పోటీ పరీక్షల స్థాయికి విద్యను అందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తూ తల్లిదండ్రుల విశ్వాసాన్ని పొందాలని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, మమత, స్వప్న, భూ జ్యోతి పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండల కేంద్రంలో అయోధ్య శ్రీరామ అక్షింతలను శనివారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ నెల 22వ తేదీన అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భేంగా మండల కేంద్రంకు వచ్చిన అయోధ్య శ్రీరామ అక్షింతలను జైశ్రీరామ్ జైజై శ్రీరామ్ నినాదాలతో ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాను, స్వామి, దేవేందర్, సత్యం, దేవరాజ్, రాజేష్, సంతోష్ తదితరులున్నారు.

## జిల్లెల్లలో సిపిఐ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమం



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో సిపిఐ పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించి 98 సంవత్సరాలు అవుతుందని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి స్వతంత్రం సిద్ధించడంలో కమ్యూనిస్ట్‌ల పాత్ర ఎంతో ఉందని అన్నారు. తెలంగాణలో నిజాం సర్కార్ మెడలు వంచి పది లక్షల ఎకరాల భూములు పంచడం జరిగిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా 3వేల గ్రామాలు విముక్తి చెందాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 98వేల మంది, సిరిసిల్ల జిల్లాలో 1200 మంది కమ్యూనిస్ట్ కార్యకర్తలు ప్రజల కోసం పని చేస్తున్నారని అన్నారు. దోపిడీ, పీడన లేని సమాజం కోసం ప్రజలను పోరాటం వైపు మరలించడం కోసం కమ్యూనిస్ట్ పార్టీ భవిష్యత్ కార్యక్రమాల కోసం పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు, బాముపల్లి శంకర్, బాలరాజు, శ్రీనివాస్, మల్లయ్య, రాజశేకర్, చంద్రం, బాల్ నర్సు, రాజేందర్, కొమురయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎంను కలిసిన ఏఐటియుసి నాయకులు



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి రాష్ట్ర నాయకులు హైదరాబాద్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి యాజమాన్యం బిడ్‌లలో పాల్గొనే విధంగా యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని, సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, కోల్ ఇండియాలో కార్మికులకు యాజమాన్యం చెల్లిస్తున్నటువంటి సింగరేణి పెర్క్స్‌పై ఐటి మినహాయింపును అధికారులకు చెల్లిస్తున్న యాజమాన్యం కార్మికులకు కూడా చెల్లించే విధంగా చూడాలని, ఇటీవల హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 149 మంది జూనియర్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని, తదితర సింగరేణి కార్మికుల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరగా, దానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కలిసిన వారిలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అడిషనల జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు సారయ్య, కె.వీరభద్రయ్య తదితరులున్నారు.

## మామిడి రమేష్, నవీన్‌ల కుటుంబాల పరామర్శ



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
ఇటీవల కల్తీ కల్లు తాగి మృతి చెందిన అడ్డగుంటపల్లి, ఎన్టీఆర్ నగర్‌లకు చెందిన మామిడి రమేష్, నవీన్‌ల కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరామర్శించారు. కల్తీ కల్లు సేవించి, ఇద్దరు మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్ము వేణు గోపాల్, బిఆర్ఎస్ నాయకులు అచ్చ వేణు, చెలకలపల్లి శ్రీనివాస్, మేకల తిరుపతి, మెతుకు దేవరజ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్‌ను సన్మానించిన తహశీల్దార్



**చందుర్తి, ప్రభాతవార్త.**
వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ శుక్రవారం శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ విప్‌గా నియామకమైన ఆది శ్రీనివాస్ మొట్టమొదటిసారిగా ప్రభుత్వ అధికార కార్యక్రమంలో పాల్గొనగా, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చందుర్తి ఆలయాల శుద్ధి



**చందుర్తి, ప్రభాతవార్త.**
ఈ నెల 22వ తేదీన అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో శనివారం ఆలయాలను శుద్ధి చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ చందుర్తి శాఖ ఆధ్వర్యంలో ఆలయాలను శుద్ధి చేశారు. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మండల శాఖ ప్రముఖ్ లక్కర్సు శశి కుమార్, సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిర్రం తిరుపతిలు మాట్లాడుతూ 22వ తేదీ సోమవారం రోజున స్థానిక మార్కండేయ దేవాలయంలో ఉదయం 10గంటల నుంచి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు, హనుమాన్ చాలీసా పారాయణము, రామ మంత్ర జపం, అయోధ్య రామ మందిరంలో జరిగే ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష లైవ్ ప్రసారం ఉంటుంది. అదే రోజు సాయంత్రం 6గంటలకు 500 సంవత్సరాల హిందువుల పోరాటం నెరవేరిన సందర్భంగా ప్రతి ఇంటి దగ్గర 5 రామ జ్యోతి దీపాలను వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అత్తెన మహేందర్, చిలుక రాము, గణేష్, సాగర్, చరణ్ తదితరులున్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మైనర్ బాలికలను మోసం చేసిన వ్యక్తి రిమాండ్

– వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి

**వేములవాడ, ప్రభాతవార్త.**
ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మైనర్ బాలికలను మోసం చేసిన వ్యక్తి రిమాండ్‌కు పంపించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. మైనర్ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని శారీరకంగా వాడుకొని మోసం చేసిన గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన నర్ర విజయ్ కుమార్‌ను శనివారం అమ్మాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి, నర్ర విజయ్ కుమార్‌ను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

## వీధి వీధిన శ్రీరామనామాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
అయోధ్య దివ్య రాముడి ప్రతిష్టామహోత్సవం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం వీధి వీధిన గోడలపై శ్రీరామనామాల వాల్ పేయిటింగ్ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారితో పాటు మండలంలోని పలు గ్రామాలలో వీధి వీధిన గోడలపై శ్రీరామనామాలు పేయింటింగ్ చేశారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆయా గ్రామాల జై శ్రీరాం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## సబండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి, ప్రభాతవార్త:**
సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో అర్హులైన 96 మంది లబ్ధిదారులకు 96,11,136 రూపాయల విలువజేసే కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, జోడెద్దుల్లాగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. పేదవారికి లబ్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే కళ్యాణ లక్ష్మి పథకం ఉందని అన్నారు. అభివృద్ధి విషయంలో ఎవరూ ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధిచేస్తామని న్నారు. నాకు రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని ఎన్నటికీ మర్చిపోనని అన్నారు. గతంలో లాగానే అందరి మధ్య మీలో ఒకడిగా ఉంటానని అన్నారు. ముఖ్యంగా చందుర్తి-మోత్కురావుపేట రహదారి నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కన్నా రెట్టింపు అభివృద్ధిని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సర్పంచ్‌లు లింగంపల్లి కరుణాకర్, సిరికొండ ప్రేమలత, దుమ్ము అంజయ్య, లింగంపల్లి సత్తయ్య, నేతికుంట జలపతి, ఐతం దేవేంద్ర, లక్ష్మినారాయణ, మ్యాకల పర్శ రాములు, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి రేణుక, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ తదితరులున్నారు.

## టిఎస్ ఎంఆర్‌పిఎస్ జిల్లా నూతన అధ్యక్షునిగా యాసర్ల రాజ్‌కుమార్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



టిఎస్ ఎంఆర్‌పిఎస్ జిల్లా నూతన అధ్యక్షునిగా యాసర్ల రాజ్‌కుమార్ నియమితులయ్యారు. జిల్లా స్థాయి సమావేశంలో గోదావరిఖనిలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లా బాడీ కమిటీలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో టిఎస్ ఎంఆర్‌పిఎస్ జిల్లా నూతన అధ్యక్షునిగా గోదావరిఖనికి చెందిన యాసర్ల రాజ్‌కుమార్ (తిమోతి)ని నియమించడం జరిగింది. అలాగే రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా కమిటీలను వేయాలని వంగలపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కొట్టెపల్లి దుర్గాప్రసాద్, ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, ఎంఎస్ఎఫ్ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఈర్ల ప్రేమ్‌కుమార్, ఎంఆర్‌పిఎస్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ మేడి ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ కార్పొరేషన్ అధ్యక్షుడు కుమ్మరి నవీన్, పాలకుర్తి మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు రమేష్, అంతర్గాం మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు దయాకర్, కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సుందిళ్ల రేణుక తదితరులున్నారు.

# ముగిసిన సమాచార హక్కు చట్టం వర్క్‌షాప్ సెమినార్

**- రెండోరోజు న్యాయవాద దంపతుల హత్యపై చర్చ**

**- సమాచార హక్కు చట్టం కార్యకర్త ఇనుమల సతీష్**



మంథని - ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టంపైన పూర్తి స్థాయిలో అవగాన కల్పించటానికి హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో చివరిరోజు శనివారం వర్క్‌షాప్ సెమినార్ వివిద అంశాలపైన చర్చించారని సమాచార హక్క చట్టం కార్యకర్త ఇనుముల సతీష్ తెలిపారు. రెండవ రోజు జరిగిన చర్చలో ప్రధానంగా మంథని నియోజకవర్గంలో జరిగిన న్యాయవాద దంపతులు గట్టు నాగమణి వామన్‌రావు ల దారుణహత్యపైన చర్చ జరిగిందని ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం పైన అవగాహన సెమినార్‌లో చివరిరోజున పలు అంశాలపైన చర్చజరిగిందని దీనిలో ముఖ్యంగా న్యాయవాద దంపతుల దారుణహత్య గురించి చర్చించటం జరిగిందన్నారు. మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం కల్వచర్ల వద్ద జరిగిన న్యాయవాద దంపతుల దారుణ హత్య సంఘటన ప్రాంతంలో బస్సులో ఉన్న ప్రయాణికుల మానసిక స్థితిగతులపై జరిగిన పరిశోధనపైన సెమినార్‌లో మానవ వనరుల అభివృద్ధి సంస్థ సీనియర్ ఫ్యాకల్టీ శ్రీనివాస్ మాధవ్ చేసిన ప్రసంగం పలువురిని ఆలోచింప చేసిందన్నారు. అనంతరం రెండు రోజుల పాటు పాల్గొన్న ఆహ్వానితులకు సర్టిఫికేట్లు అందించారు.

# మంథని వార్త

## ఓటును నమోదు చేసుకోవాలి తహసీల్దార్ స్వర్ణ



ఎలిగేడు, ప్రభతవార్త :

18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు నూతన ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని ఎలిగేడు తహసీల్దార్ స్వర్ణ అన్నారు. శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా పోలింగ్ బూతులను పరిశీలించారు. కొత్తగా ఓటు నమోదు కోసం 45 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మార్పులు చేర్పులు చేసుకోవాలనుకునేవారు. ఆదివారం పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులకు ఫామ్ 6,7,8లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ శైలజ ఉన్నారు.

# మండల స్థాయి గణిత ప్రతిభాపాటవాల్లో శ్రీనిధికి ప్రథమ బహుమతి



మంథని - ప్రభాతవార్త

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ గణిత ఫోరం జిల్లా విభాగం సూచనల మేరకు శనివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణిత ప్రతిభా పాటవాల పోటీల్లో బాలికల పాఠశాలకు చెందిన పెండ్యాల శ్రీనిధి మొదటి బహుమతి సాధించింది. ఈపోటీల్లో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఈపోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలు తెలుగు, ఆంగ్ల మాద్యమాల్లో నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రతిభా పాటవాల్లో నాన్‌రెసిడెన్సియల్ విభాగంలో ఆంగ్ల మాద్యమం నుండి బాలికల పాఠశాలలో చదువుతున్న పెండ్యాల శ్రీనిధి ప్రథమ బహుమతి గెలుచుకోగా అదేపాఠశాలకు చెందిన బుద్దార్థి దీప్తి ద్వితీయ బహుమతి, పాత హర్షిత తృతీయ బహుమతి గెలుచుకున్నారు. అదే విధంగా తెలుగు మాద్యమం నుండి మంథని జిల్లా పరిషత్తు బాలికల పాఠశాలకు చెందిన సిహెచ్ హరిణి ప్రథమ బహుమతి సాధించగా ఆరెంద పాఠశాలకు చెందిన ఆశ్వని ద్వితీయ బహుమతి, ఐశ్వర్య తృతీయ బహుమతి సాధించారు. రెసిడెన్సియల్ విభాగంలో మంథని గురుకుల పాఠశాలలో చదువుతున్న శశాంక్ ప్రథమ, వెంకటాపూర్ గురుకుల పాఠశాలకు చెందిన అభిరాం ద్వితీయ, చరణ్ తృతీయ బహుమతి అందుకున్నారు. మండలస్థాయిలో గెలుపొందిన ఈ విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు మండలం నుండి ఎంపికైనారు. వీరికి మండల విద్యాధికారి దాసరి లక్ష్మి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి హరిప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సురేష్ కుమార్, టిఎంఎఫ్ అద్యక్ష, ప్రధానకార్యదర్శులు చౌదారపు శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాత్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడుగు మల్లయ్య తండ్రి కొమురయ్య, తాత రాజకొమురయ్య ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీపీ నూనెటి సంపత్, నిదానపురం దేవయ్య, జిన్నా రాంచంద్రారెడ్డి, రావిశెట్టి సారయ్య, కొట్టె సంపత్, కుంట శ్రీకాంత్, కొత్తపల్లి సతీష్, తదితరులున్నారు.

# మురుగు కాలువను తలపిస్తున్న డి 18 కెనాల్ !

**మురుగుతో కూడి సాగు నీరందడంతో రైతుల ఇబ్బందులు**

**మురుగు ప్రవాహంతో దోమలు, ఈగల స్వైర విహారం**

**దుర్వాసన వెదజల్లడంతో ఇబ్బందులు పడుతున్న పరిసర ప్రజలు**

**వ్యాధుల బారీన పడే అవకాశాలు - పర్యవేక్షణ లోపంతోనే ఈ పరిస్థితి**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రైతులకు సాగునీరు అందించాల్సిన మంచినీటి కెనాల్ మురుగునీటి కాలువును తలపిస్తుంది. ఈ పరిస్థితి ముస్తాబాద్ మండలంలో దాపురించింది. ఎగువ మానేరు పరివాహక ప్రాంతాలైన ముస్తాబాద్ మండలంలోని రైతులు యాసంగి పంటలు వేసుకోవాలంటే డి 18 కెనాల్ ప్రధాన భూమిక పోషిస్తుంది. ఈ కాలువ ద్వారా మండలంలోని చాలా గ్రామాల రైతులకు సాగునీరు అందుతుంది. ఈ కాలువలో వ్యవసాయానికి సాగునీరు అందించాల్సింది పోయి ముస్తాబాద్ పాలక వర్గం అలసత్వంతో కనీస పర్యవేక్షణ లోపం కారణంగా డి 18 కెనాల్ మురుగు నీరు ప్రవహిస్తుంది. భారీగా మురుగు నీరు వచ్చి డి 18 కాలువలో కలిసిపోతుండటంతో ఈ కెనాల్ ద్వారా పంటలు పండించుకునే రైతులకు కలుషితమైన నీరే దక్కుగా మారింది. కలుషితమైన నీరు తమ పొలాల్లోకి వస్తుండటంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులు కాలువ ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ రవి కుమార్ మాట్లాడుతూ గతంలో డి 18 కాలువలో కలుస్తున్న మురుగు నీరు గురించి స్థానిక సర్పంచ్, ఎంపిడిఓలకు వివరించామని తెలిపారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో నేటికి మురుగు నీరు సాగునీటి కాలువలో కలుస్తుందని తెలిపారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేయాల్సిన విధులు సైతం ఇరిగేషన్ లస్కర్లు చేయాల్సి వస్తుందని ఆయన వాపోయారు.

అయితే మురుగు నీరు మూలంగా అటు రైతులకు, ఇటు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కెనాల్‌లో మురుగు నీరు మూలంగా దోమలు, ఈగలు, స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో దుర్గంధం వెదజల్లుతుంది. కెనాల్ సమీపంలో నివాసముండే ప్రజలు దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాకుండా ఈ కెనాల్ మురుగు ప్రవాహం వల్ల ప్రజలు వ్యాధుల భారీన పడే అవకాశాలు సైతం మెండుగా ఉన్నాయి. అదేవిధంగా మురుగు ప్రవహిస్తున్న కారణంగా విష సర్పాలు సైతం సంచరిస్తున్నాయని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ కాలువలో స్నానాలు సైతం చేశామని, బట్టలు ఉతికే వారని, అలాంటి నీటిలో ఇప్పుడు మురుగు నీరు కలిసి పూర్తిగా కలుషితమై ఇప్పుడు పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ప్రజలు అంటున్నారు. ఇది ఇలా ఉంటే కాలువ ద్వారా తెర్లుమద్ది వరకు అందాల్సిన కాలువ నీరు పూర్తి స్థాయిలో అందడం లేదని రైతులు వాపోతున్నారు. కెనాల్‌లో మంచినీటి ప్రవాహం సమయంలో మురుగు నీటితో కలిసి వస్తుండటం, మరో వైపు రైతులకు సంబంధించిన పశువులు ఆ నీటినే సేవిస్తుండటంతో వాటి ప్రాణాలకు సైతం ముప్పు ఉందని రైతులు వాపోతున్నారు. మురికి కాలువల ద్వారా వస్తున్న చెత్తా చెదారం, తూముల వద్ద నిలిచిపోవడంతో యాసంగి పంటకు నీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు. పరిస్థితిపై గ్రామ పంచాయతీ పాలక వర్గం సర్పంచ్ చొరవ చూపాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్య, అవసరాలను దృష్టిలో పెట్టుకొని మురికి నీటిని కాలువలో కలకుండా శాశ్వత పరిష్కారం చూడాలని కోరుతున్నారు.





# 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి


జూలపల్లి, ప్రభాతవార్త :

జనవరి 1.2024 నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి పౌరులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా తేది 20 జనవరి 2024 రోజున జూలపల్లి మండలంలోని 24 పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులకు కొత్తగా ఓటరు నమోదు కొరకు 60 దరఖాస్తులు, మార్పులు చేర్పుల కొరకు 28 దరఖాస్తులు వచ్చాయి. ఇంకా ఎవరైనా 18 సంవత్సరాలు నిండి ఓటరుగా నమోదు చేసుకోక పోయిన, మార్పులు, చేర్పుల చేసుకోవాలనుకున్న తేదీ 21 జనవరి 2024 రోజున సంబంధిత పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులకు ఫార్మ్ 6,7,8 లో దరఖాస్తులు చేసుకోగలరు.

## ఇంటింటా అయోధ్య పూజిత అక్షింతల వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి పూజిత అక్షింతలను శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డివాడలో ఇంటింటా అందచేశారు. భక్తిశ్రద్దలు డప్పుచప్పులతో భజనలు చేస్తు ఇంటింటా అక్షింతలను పంపిణీ చేశారు. ఇంట్లోని మహిళలు మంగళహారతులతో అక్షింతలను స్వీకరించారు. రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు జై శ్రీరాం భక్తులు పాల్గొన్నారు.



# గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌ను మోడల్ బస్ స్టేషన్‌గా పునర్ నిర్మించండి

- ఆదాయ వనరుల కోసం పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసి ఆర్టీసీకి ఆదాయం సమకూర్చండి
- రవాణా శాఖ మంత్రిని కోరిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత 30 సంవత్సరాల క్రితం ప్రజా రవాణా సౌకర్యార్థం నిర్మించిన గోదావరిఖని బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని, అలాగే 30 సంవత్సరాల క్రింద ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం అధిక మొత్తంలో ప్రయాణికుల రవానా ఆర్టీసీ ద్వారా జరుగుతున్నదని, అలాగే ఉత్తర తెలంగాణలోనే గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అధిక ఆదాయాన్ని కలిగి ఉన్నదని, నేటి జనాభా ప్రాతిపదికనుగుణంగా గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌ను మోడల్ బస్టాండ్‌గా పునర్ నిర్మించాలని, తద్వారా పారిశ్రామిక ప్రాంతానికి మెరుగైన సౌకర్యం, వసతులు కల్పించబడుతాయని, అలాగే బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి, వ్యాపార కార్యకలాపాలు జరిపినట్లయితే తద్వారా వచ్చే ఆదాయం టిఎస్ ఆర్టీసీకి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అలాగే బడుగు, బలహీన వర్గాల నిరుపేద ప్రజల విద్యార్థుల సౌకర్యార్థం మెరుగైన విద్య నదుపాయం అందించాలంటే రామగుండం మండలం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మహాత్మ జ్యోతి రావు బాపూలే విద్యాలయాన్ని 35 కోట్లతో ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని, తద్వారా విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని, బావి తరాలు మేధావులు అవుతారని రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షల్లో మన జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలని, విద్యార్థులు తప్పకుండా పరీక్షల్లో పాస్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే మన లక్ష్యం అని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులకు 10 జిపిఎ వచ్చినప్పటికీ ఒక విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా ఉండటమే కీలకమని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు విద్యార్థులపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా పని చేయాలి





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జిపిడిపి జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ఒకే రోజు మార్పు సాధ్యం కానప్పటికీ నిరంతరాయంగా కృషి చేయడం వల్ల రాబోయే 6 నెలలు, సంవత్సరకాలంలో అద్భుత ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం, జిపిడిపి శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా ఉండాల్సిన అవసరం ఉందని, జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు, సిబ్బంది మంచి పని తీరు కనబరుస్తున్నారని, భవిష్యత్ కాలంలో మరింత మెరుగైన దిశగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సిపిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనా యువత ఓటు నమోదు చేసుకోవాలి

- పకడ్బందీగా ఓటరు జాబితాను తయారు చేయాలి
- ఓటు హక్కు పొందేందుకు యువకులకు అవగహన కల్పించాలి
- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్



**కోనరావుపేట,ప్రభాతవార్త:** అర్హులైనా యువత ఓటు నమోదు చేసుకోవాలి, ఏమైనా సందేహాలుంటే దగ్గరలో ఉన్న ఓటరు నమోదు కేంద్రంలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. శనివారం కోనరావుపేట మండలం నిజామాబాద్,రామన్నపేట,కమ్మరిపేట తండాల్లోని ఓటరు నమోదు కేంద్రాలను ప్రత్యేక ఓటరు సంక్షిప్త,పునరీక్షన కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 వ తేది నుంచి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత, తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ఏ ఒక్కరూ మిస్ ఔట్ కాకుండా బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రత్యేక ఓటరు సంక్షిప్త, పునరీక్షన కార్యక్రమంలో భాగంగా ఆదివారం సైతం ఓటరు జాబితాలో నవరణలు,మార్పులు, చేర్పులు చేసుకునే కార్యక్రమం జరుగుతుందన్నారు. అందరూ బూత్ లెవల్ అధికారులు తమ పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల సంఖ్య ఎంత, కొత్తగా ఎంతమంది ఓటర్లను నమోదు చేశారనీ, చనిపోయిన, డబుల్‌గా నమోదైనా ఓటర్ల తొలగింపు తదితర అంశాల పై బూత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు కేంద్రాలను ఎప్పటికప్పుడు మండలాధికారులు సందర్శించాలనీ, తప్పులుగా నమోదు చేయకుండా పర్యవేక్షించాలన్నారు. అనంతరం నిజామాబాద్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, సౌకర్యాలు పరిశీలించి, విద్యార్థుల సంఖ్య హాజరు శాతం అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు తదితరులు ఉన్నారు.



# జిపిడిపి గ్రామ సభలు గ్రామల్లో

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** మండలంలోని గుమ్మపూర్,వెంకటాపూర్,నాగులపేట,సంగెం,ధర్మారం గ్రామల్లో జిపిడిపి 2024,25 సంవత్సర గ్రామ సభలు నిర్వహించారు.ఈ మేరకు గ్రామ సభల్లో ఎంపీపీ తోట నారాయణ,ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీఓ నీరజలు పర్యవేక్షించారు.ఈసందర్భంగా గ్రామల అభివృద్ధికై శాఖల వారిగా సమాచారాన్ని సేకరించి,సంకల్ప్ థీమ్‌లకు సంబంధించి ప్రాధాన్యత పనులను గుర్తిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఉపసర్పంచులు కార్యదర్శులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యుత్ లైన్‌మెన్‌లు,అంగన్‌వాడి టీచర్లు,విఏఎలు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు,ఎఫ్‌ఎలు,గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364